ఊపిరి ఆడుతుందా లేదా పరిశీలించండి. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నప్పుడు, విషం, ఆసిడ్, వాంతులు సందర్భంలో మినహా మిగిలిన సందర్భంలో నోటితో కృత్రిమ శ్వాస అందించాలి.

**మూడవ ప్రాణ రక్షణ సూత్రం :**

గుండె కొట్టుకోవడాన్ని పరిశీలించాలి. స్పందన లేకపోతే ఎదురు రొమ్ముపై అరచేతులు ఒక దానిపై ఒకటి ఉంచి అణిగేట్లు నొక్కాలి.

**మీకు తెలుసా ?**

ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారు. ఎందుకంటే మొదటి గంటలో సరయిన చికిత్స అందించడం ద్వారా ఎక్కువ సందర్భాలలో ప్రాణాపాయం నుండి తప్పించవచ్చు.

**ఆలోచించండి, చెప్పండి**

బెణికిన గాయాలైతే ఏం చేయాలి?
ఎముకలు విరిగితే ఏం చేయాలి?
కాలిన గాయాలకు ఏం చేయాలి?
విషపదార్థాలు తీసుకుంటే ఏం చేయాలి?
గుండె పోటు వస్తే ఏం చేయాలి?

SCERT TELANGANA

### In case of sprains

Do not rub the ointment on the sprain. Let the sprained part rest. Apply ice wrapped in a thick cloth or polythene cover instead of applying directly on the sprained part. Bandage the wound with a crape cloth which is available in medical shops. Remove the bandage at bed time. Keep the sprained part raised.

### In case of burns

Keep the burnt part under the running cold water for 15-20 minutes. If the burns are too severe, ointment must be applied. Remember, never pinch the blisters. Never bandage it. Never rub. Never apply ice. Do not run when you catch fire. The air can increase the fire. It may be risky. Follow the SDR principle, STOP-DROP-ROLL.

### In case of consumption of poison

Give plenty of water to the person to decrease the intensity / severity of the poison while taking him to the hospital. The essential thing is, the person should neither vomit nor fall unconscious.

### In case of unconsciousness

The unconscious person should be made to lie on one side keeping the chin up while taking to the hospital. You should not take him / her lying down on his / her back as there is a the risk of the tongue blocking the respiration.

### In case of heart attack

A pain in the chest is thought to be a heart attack. If a person feels pinpricking sensation in the chest and pain in any other part of the body, then we can consider it as heart attack. Intense sweating, nausea and chest pain indicate heart attack.

When there are no medicines available we should make the person sit, ask him to cough and take him to the hospital. Do not let him sleep, walk or stand.

### In case of a fracture

See that the fractured part is not moved while taking the patient to the hospital.

SCERT, TELANGANA

దేనికి ఏ ప్రథమ చికిత్స ?

### బెణికిన గాయాలైతే ఏంచేయాలి?

బెణికిన గాయంపై ఆయింట్‌మెంట్‌తో గట్టిగా రుద్దకూడదు. ఆ ప్రాంతానికి కాస్త విశ్రాంతి (Rest) ని ఇవ్వాలి. తర్వాత ఐస్‌ని ఆ ప్రాంతంపై డైరెక్ట్‌గా కాకుండా ఏదైనా దళసరి గుడ్డలో కానీ, పాలిథిన్ కవర్‌లో కానీ ఉంచి కాపడం పెట్టాలి. మెడికల్ షాపుల్లో దొరికే 'క్రేప్ బ్యాండేజీ'తో కట్టుకట్టాలి. పడుకునేప్పుడు మాత్రం విప్పాలి. గాయం అయిన ప్రాంతాన్ని ఎత్తుగా పెట్టాలి.

### కాలిన గాయాలకు ఏం చేయాలి?

మొట్టమొదట కాలిన ప్రాంతాన్ని ధారగా వచ్చే చల్లని నీటికింద లేదా చల్లని నీటిలో 15-20 ని॥లు పెట్టాలి. ఆ తదుపరి అరచేయి మందంలోపుగాయం అయితేనే ఆ గాయంపై ఆయింట్‌మెంట్ రాయాలి.

గుర్తుపెట్టుకోండి - ఎప్పుడూ కాలిన బొబ్బల్ని చిదపరాదు. కాలిన గాయాన్ని బ్యాండేజీ గుడ్డతో కట్టరాదు. రుద్దరాదు. ఐస్ పెట్టరాదు. మనకు మంటలు అంటుకున్నప్పుడు పరిగెత్తకూడదు. గాలికి మంటలు ఎక్కువై ప్రమాదం జరగవచ్చు. అప్పుడు SDR నియమం పాటించాలి. STOP (ఆగండి). DROP (కిందపడిపోండి) ROLL (అటూ ఇటూ దొర్లండి).

### పాయిజన్స్ (విషపదార్థాలు) తీసుకుంటే ఏంచేయాలి?

'పాయిజన్' తీసుకున్న వ్యక్తికి సాధ్యమైనంత వరకూ ఆ విషతీవ్రత తగ్గించడానికి ఎక్కువగా నీటిని ఇస్తూ ఆసుపత్రికి తీసుకెళ్ళాలి. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆ వ్యక్తికి వాంతి చేయించకూడదు. స్పృహ తప్పిపోనివ్వకూడదు.

### స్పృహతప్పిపోతే ఏంచేయాలి?

స్పృహ తప్పిపోయిన వ్యక్తిని. ప్రక్కన తిప్పి పడుకోబెట్టి,గడ్డాన్ని ఎత్తిపెట్టి, ఆసుపత్రికి తీసుకెళ్ళాలి. వెల్లకిలా పడుకోబెట్టి తీసుకెళ్ళకూడదు. అలా తీసికెళ్ళడం వల్ల నాలుక గొంతుకి అడ్డంపడి శ్వాస ఆగిపోయే అవకాశాలు ఉన్నాయి.

### గుండెపోటు వస్తే ఏంచేయాలి?

'గుండెపోటు' అంటే ఛాతీలో నొప్పి అని అనుకుంటారు. ఏ వ్యక్తికైనా ఛాతీప్రాంతంలో తీవ్రంగా పొడిచినట్లుగా ఉండి, నొప్పి ఉండడంతో పాటు శరీరంలో ఇంకెక్కడైనా నొప్పిగా ఉంటే తప్పనిసరిగా గుండెపోటు అని చెప్పవచ్చు. ధారాపాతంగా చెమట కారడం, కడుపులో వికారంగా ఉండి ఛాతినొప్పి కూడా వస్తే "గుండెపోటు"గా అనుకోవచ్చు.

ఆ సమయంలో మన దగ్గర ఏ మందులూ లేకుంటే ఆ వ్యక్తిని బాగా దగ్గమని చెప్తూ, కూర్చోబెట్టే ఆసుపత్రికి తీసుకెళ్ళాలి. పడుకోబెట్టకూడదు - నడిపించకూడదు - నిలుచోబెట్టకూడదు.

### ఎముకలు విరిగితే ఏంచేయాలి?

ఏ ఎముక విరిగినా, ఆ ప్రాంతాన్ని కదలనివ్వకుండా చూస్తూ ఆసుపత్రికి తీసుకువెళ్ళాలి.



SCERT TELANGANA

**Group work**



How do you recognise a person affected by paralysis ? What are the symptoms of paralysis ?

What should be done in case of a dog bite?

What first - aid should be given to the victim of a snake bite?

What do you do in case of a sun stroke?

What should be done when a chemical falls in eyes?

## How to recognise paralysis?

If anyone is suffering with B.P. in your house and they complain of nausea or senselessness, ask that person to laugh. If the shape of the mouth appears odd and if is crooked and he is unable to speak properly and is unable to raise his hand, then it can be considered as paralysis. We should take him to the hospital in the first hour (Golden hour).

## In case of dog bite

Wash the bitten area (monkey's bite, dog's bite, cat's bite, etc) with soap. But do not cover the wound with cloth or bandage.

## In case of snake bite

Most of the snakes are not poisonous. A person bitten by snake can collapse due to fear. We should take steps to reduce the person's fear. We should not move the bitten parts. We should see that the person does not become unconsious.

## In case of sun stroke

Not everyone who moves in the sun will suffer from sun stroke. The symptoms of sunstroke are high temperature, nausea, vomitings and severe headache. A person with these symptoms should not be allowed to drink water. Wipe the person's body with a cloth dipped in the cold water (till the body regains normal temperature). Then we should give ORS solution or electral water.

## In case of chemical falling in eyes:

If any chemical falls into our eyes while experimenting in the lab or in the house, we should keep the eyes under cool running water for 15-20 minutes. But we should not rub the eyes even if there is severe burning sensation. We should bend our head to the affected side so that the affected eye is cleased without causing any trouble to the uneffected eye.

SCERT, TELANGANA

## జట్టు పని



వృద్ధులకు పక్షవాతం వస్తుంటుంది. ఎలా గుర్తుపడతారు?
కుక్కలు కరిస్తే గాయమౌతుంది. కుక్కకాటుకు గురైతే ఏం చేయాలి?
పాము కాటుకు గురైతే ఏం చేయాలి?
వడదెబ్బ తగిలితే ఏం చేస్తారు?
కంట్లో రసాయనం పడితే ఏం చేయాలి?

### పక్షవాతాన్ని ఎలా గుర్తుపట్టాలి?

మీ ఇంట్లో ఎవరికైనా ఎక్కువగా బి.పి. ఉంటే వాళ్ళు ఒళ్ళు తిరుగుతోందనీ, తిమ్మిరిగా ఉందనీ చెప్తే మొట్టమొదట ఆ వ్యక్తిని నవ్వి చూపెట్టమనండి. ఆ వ్యక్తి యొక్క మూతి నవ్వేప్పుడు వంకరగా ఉంటే, సరిగ్గా మాట్లాడలేకపోతే మరియు చేతులు ఎత్తలేకపోతే దానిని పక్షవాత చిహ్నంగా గుర్తించాలి. ఆ వ్యక్తిని తక్షణమే (గోల్డెన్ అవర్‌లో) ఆసుపత్రికి తీసుకెళ్ళాలి.

### కుక్కకాటుకి గురైతే ఏంచేయాలి?

కుక్క, కోతి, పిల్లి, సుండెలుక వంటివి ఏవి కరిచినా ఆ ప్రాంతాన్ని సబ్బు నీళ్ళతో కడగాలి. కానీ ఆ గాయాన్ని బ్యాండేజీక్లాత్‌తో మూయడంగానీ, కుట్టువేయడంగానీ చేయకూడదు.

### పాముకాటుకి గురైతే ఏంచేయాలి?

'పాముకాటు'కి గురైన వ్యక్తి మరణించడానికి 90% కారణం భయం. మనం చేయాల్సిందల్లా ఆ వ్యక్తికి ధైర్యాన్నివ్వాలి. కాటువేసిన ప్రాంతాన్ని కదలకుండా ఉంచాలి. స్పృహ తప్పిపోకుండా చూస్తూ ఆసుపత్రికి తీసికెళ్ళాలి.

### 'వడదెబ్బ' తగిలితే ఏంచేయాలి?

ఎండలో తిరిగిన ప్రతీ వారికి 'వడదెబ్బ' సంభవించదు. వడదెబ్బ లక్షణాలేంటంటే – ఆ వ్యక్తికి విపరీతమైన జ్వరం, ఒళ్ళు తిరగడం, వాంతి వచ్చినట్లు ఉండడం, బాగా తలనొప్పి ఉంటాయి. ఎప్పుడైనా గుర్తుపెట్టుకోండి. ఈ లక్షణాలున్న వారికి నీళ్ళు తాగించే ప్రయత్నం చేయకండి. మొదటగా ఆ వ్యక్తి శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి. (అతని శరీరం సాధారణ ఉష్ణోగ్రత వచ్చేదాకానే) ఆ తర్వాతే O.R.S. ద్రావణం కానీ, ఎలక్ట్రాల్ కలిపిన నీటినికానీ ఇవ్వాలి.

### కంట్లో రసాయనాలు

ప్రయోగశాలల్లో ప్రయోగాలు చేస్తున్నప్పుడు లేదా ఇంట్లో ఉన్నప్పుడు కంట్లో రసాయనాలు పడితే ఆ ప్రాంతాన్ని ఉధృతంగా ప్రవహించే చల్లని నీళ్ళ కింద కంటిని కనీసం 15–20 నిమిషాలు ఉంచాలి.

తీవ్రమైన మంటవున్నా కూడా కళ్ళు నులిమే ప్రయత్నం మాత్రం చేయకూడదు. రసాయనం పడిన కంటిని పక్కన ఉన్న కన్నుకు ఇబ్బంది కలక్కుండా ఎటువైపు పడిందో అటువైపువుంచి, ప్రవహించే నీళ్ళ కింద ఆ రసాయనం పోయే దాకా కనీసం 15–20 నిమిషాల వరకు కన్నును ఉంచాలి.

SCERT, TELANGANA

## In case of unconsciousness

When we stand in assembly for a long time without having suffecient food sufficiently there are chances of us becoming unconscious due to exhaustion. In such a case, instead of putting the cheeks, if you lift the legs up and bend the head sideways there is a possibilty of that person gaining consciousness. Usually a person becomes unconscious because of less blood supply to the brain. By keeping the legs in a position higher than the head, the brain receives blood and the person may become normal.

## In case of heart failure



Let us now learn about the most important aspect of first Aid, 'The CPR'.

There is a possibility of heart failure when a person suffers a severe heart attack, electric shock or any other reason. The first aid given in such case is called CPR. CPR means C- Cardio P- pulmonary R- Resuscitation and restart.

CPR is done by pressing (neither gently nor too heavily) with your palms at the spot 2-3 inches away from the place where the ribs end (chest bones). You should press 30 times taking care that your hand is straight while pressing. Then try to give oral respiration twice. Thus, we should try thrice in a minute till the heart beats again. Do not forget to close the nostrils and lift the chin during artificial respiration.

SCERT, TELANGANA

### కళ్ళు తిరిగి పడిపోతే ఏంచేయాలి?

మనం ప్రార్థనలో నిలుచున్నప్పుడు, సరిగ్గా తినకుండా పాఠశాలకు వెళ్ళినప్పుడు కళ్ళు తిరిగి కిందపడిపోయే అవకాశాలున్నాయి కదా! అప్పుడు ఆ వ్యక్తిని చెంపలపై తట్టడం లాంటిది చేయకుండా పడిపోయిన వ్యక్తి కాళ్ళని ఎత్తుగా పెట్టి తలని పక్కకి పెట్టి ఉంచడంవల్ల కాసేపట్లో లేచి కూచునే అవకాశం ఉంది. ఇలా ఎందుకవుతుందంటే మెదడు రక్త ప్రసారం తక్కువ కావడంవల్ల. మనం కాళ్ళు ఎత్తి ఉంచడంవల్ల మెదడుకు రక్తప్రసరణ బాగుగా జరిగి త్వరగా కోలుకునే అవకాశం ఉంది.

### గుండె ఆగిపోతే

ఇప్పుడు మనం అతి ముఖ్యమైన C.P.R. అంటే ఏంటో తెలుసుకుందాం.



ఎవరైనా వ్యక్తికి తీవ్రమైన గుండెపోటు వల్లకానీ, తీవ్రమైన కరెంట్‌షాక్ వల్లకానీ, ఇంకే కారణంవల్లగానీ గుండె ఆగిపోయే అవకాశం ఉంటుంది. అప్పుడు మనం అక్కడుంటే చేసే ప్రక్రియని C.P.R. అంటాం. C.P.R. అంటే– C-Cardio (గుండె), P-Pulmonary (ఊపిరితిత్తులు), R-Resuscitation & Restart (తిరిగి స్టార్ట్ చేయడం) అంటాం.

ఇది ఎలా చేయాలంటే గుండె ఆగిపోయిన వ్యక్తి ఛాతీ మధ్య ఎముక అంతం అయిన చోటి నుండి 2–3 అంగుళాలపైన మీ అరచేతితో అదిమిపెట్టి, మీ చేతిని నిటారుగా ఉండేట్టు చూస్తూ మధ్య ఎముకపై 30 సార్లు వత్తిడి కల్గించాలి. (మరీ గట్టిగా కాకుండా సున్నితంగా కాకుండా) – ఆ తదుపరి నోటి నుంచి నోటి ద్వారా 2 కృత్రిమశ్వాసల్ని. ఊపిరితిత్తుల్లోకి పంపించాలి. ఇలా నిమిషానికి (30:2 × 3) 30 సార్లు వత్తిడి కల్గిస్తూ రెండు సార్లు కృత్రిమ శ్వాసలను ఇవ్వాలి. ఇలా మూడు సార్లు చేయాలి. ఇలా ఆ వ్యక్తి గుండె స్టార్ట్ అయ్యేవరకు మనం ప్రయత్నం చేయాలి. కృత్రిమ శ్వాసలోనికి పంపించినప్పుడు ముక్కు రంధ్రాల్ని మూయడం – గెడ్డాన్ని పైకెత్తడం మరిచిపోవద్దు సుమా!



SCERT, TELANGANA

## Group work



What do you do if anything blocks the throat?
How do you stop excessive bleeding when injured?
What to do when the nose bleeds?
What should we do in case of an electric shock?

### In case of a block in the throat

Do not try to remove the thing blocking the throat with your hand. Ask the person to bend forward and hit 4-5 times on his back. Ask him to cough while hitting. If the thing doesn't come out then try to press the stomach and ask the person to cough. The thing blocking the throat may come out.

### How to stop bleeding

If the bleeding is light, press the part hard and keep it in a position above the heart'. In case of heavy bleeding the bleeding may not stop even if we follow the same procedure. Hence the person should be taken to the hospital in the golden hour.

### In case of bleeding nose

Never bend the head backwards in case of a bleeding nose. Bend the head forward and press the soft part of the nose for 10 minutes. Do not use cotton to stop the bleeding. Do not try to stop bleeding if the person is suffering from B.P. The bleeding stops after 5-10 drops as BP works as a safety valve.

### In case of electric shock

In case of electric shock at home, switch off the connection and remove the plug. Then go to the person and lift his chin up so that the respiration begins. If this doesn't work give him artificial respiration. Sometimes there may be heart failure due to severe electric shock. This is called cardiac arrest. Give CPR to such persons.

### Do you know

As per the guidelines of the WHO we should not tie, cut or suck the blood in case of a snake or a scorpion bite. There is a possibility of blood circulation being blocked if you tie we should not cut the bitten part with a blade or a knife as it may lead to Tetanus. There is a danger to the person who is sucking the blood from the bitten area. The poison may enter his body while sucking, if he has injuries in his mouth.

SCERT, TELANGANA

**జట్టు పని**



గొంతులో ఏదైనా అడ్డుపడితే ఏం చేస్తారు?
గాయాలైతే రక్తం కారుతుంది కదా! రక్తస్రావాన్ని ఎలా ఆపాలి?
ముక్కులోంచి రక్తం కారితే ఏం చేయాలి?
కరెంటు షాక్ కొడితే ఏం చేయాలి?

### గొంతుల్లో ఏదైనా అడ్డుపడితే ఏం చేయాలి?

గొంతుల్లో ఏదైనా అడ్డుపడితే, ఆ వస్తువును చేతితో లాగి తీసివేసే ప్రయత్నం చేయకూడదు. ఆ వ్యక్తిని ముందరకి వంగమని చెప్పి, వీపుపై 4–5 సార్లు చరచాలి. చరిచినప్పుడు దగ్గమని చెప్పాలి. ఒకవేళ ఆ విధంగా బయటికి రాకుంటే కడుపుపై వత్తిడి కల్గిస్తూ దగ్గమని చెప్తే ఆ వస్తువు బయటికి వచ్చే అవకాశం ఉంటుంది.

### రక్తస్రావాన్ని ఆపడం ఎలా?

ఎక్కడ చిన్నపాటి రక్తస్రావం అయినా ఆ ప్రాంతాన్ని గట్టిగా అదిమిపెట్టి, గుండె కంటే ఎత్తుగా పెట్టాలి. అధిక రక్తస్రావంలో కూడా అలాగే చేసినా – రక్తస్రావం అంతగా ఆగే అవకాశం ఉండదు కనుక ఆ వ్యక్తిని మొట్టమొదటి గంట (గోల్డెన్ అవర్)లోనే ఆసుపత్రికి తీసుకెళ్ళే ప్రయత్నం చేయాలి.

### ముక్కులోంచి రక్తస్రావం వస్తే ఎలా?

ముక్కులోంచి రక్తస్రావం వస్తే – ఎప్పుడూ తలని వెనక్కు పెట్టకూడదు. తలని ముందుకు వంచి, ముందు ఉన్న మెత్తటిభాగాన్ని 10 ని॥ల దాకా వత్తిపట్టాలి. దూదిలాంటి వాటిని పెట్టి ఆపేప్రయత్నం చేయకూడదు. బి.పి. ఉన్న వాళ్ళకి ఆపే ప్రయత్నం చేయకూడదు. వాళ్ళకి 5–10 చుక్కలు వచ్చి ఆగిపోతుంది. ఎందుకంటే వాళ్ళకి బి.పి. "సేఫ్టీవాల్వు'లాగా పనిచేస్తుందన్న మాట.

### 'కరెంట్ షాక్' కొడితే ఏంచేయాలి?

ఇంట్లో 'కరెంట్‌షాక్' సంభవిస్తే, మొదలు స్విచ్‌ఆఫ్ చేయాలి. ప్లగ్గును తీసేయాలి. అలా లాగిన తర్వాత ఆ వ్యక్తి దగ్గరకెళ్ళి, ఆ వ్యక్తి గడ్డాన్ని పైకెత్తాలి. అలా ఎత్తడం వల్ల శ్వాస ప్రారంభం అయ్యే అవకాశం ఉంటుంది. అలా కాని పక్షంలో నోటి నుంచి నోటి ద్వారా కృత్రిమ శ్వాసని ఇవ్వాలి. ఒక్కోసారి 'కరెంట్ షాక్' ఎక్కువగా కొట్టడంవల్ల ఆ వ్యక్తికి గుండె ఆగిపోయే అవకాశం ఉంటుంది. దాన్నే "కార్డియాక్ అరెస్ట్" అంటారు. ఆ వ్యక్తికి కృత్రిమశ్వాస ఇవ్వడమే కాకుండా ఆగిపోయిన గుండెని తిరిగి కొట్టుకొనేలా ప్రయత్నం చేయాలి.

### మీకు తెలుసా ?

ప్రపంచ ఆరోగ్య సంస్థవారి సూచనల ప్రకారం పాము లేదా తేలు కుట్టినప్పుడు తాడు కట్టడం, గాటు పెట్టడం, రక్తం పీల్చడం వంటివి చేయరాదు. తాడు కట్టడంవల్ల రక్తం సరఫరాలో ఇబ్బందులు కలుగవచ్చు. శుభ్రపరచని బ్లేడు, చాకువంటివి ఉపయోగించి గాటు పెట్టడంవల్ల ధనుర్వాతం రావచ్చు. రక్తాన్ని నోటితో పీల్చితే విషం వారి శరీరంలోకి చేరే ప్రమాదం ఉంది.

SCERT, TELANGANA

## 11.9. Who helps?




We should dial 108 in case of fire accident, road accident and natural calamities. This is a free service. If you dail 108, they will inform fire engines, the ambulance or the police as per the need or you can contact St. Johnson's ambulance. They help immediately. Everyone should take safety measures within one's reach to prevent accidents and ill health. Give first aid when necessary. Use the facilities provided by government. Learn about first aid and use this knowledge as the situation demands.

### Think and Say

1) What would you do when you come to know about an accident ?
2) Imagine that you happened to see an accident on your way to school. Nobody cares about the accident. What would you do?

We should not neglect the road accidents. Call 108 and inform them immediately. Inform the victim's relatives. Thus we may help in saving a life.

### Key words

| | | |
|---|---|---|
| safety measures | bleeding | CPR |
| accidents | natural calamities | paralysis |
| earthquake | fire accidents | 108 vehicle |
| floods | first aid | heart attack |
| sun stroke | life saving principles | poison |

SCERT, TELANGANA

## 11.9 ఎవరు సహాయం చేస్తారు?




ఏదైనా అగ్నిప్రమాదం, రోడ్డు ప్రమాదం, ప్రకృతి వైపరీత్యం లాంటివి జరిగినప్పుడు మనం వెంటనే 108 నెంబరుకు ఫోన్ చేయాలి. ఇది ఉచితంగా లభించే సేవ. 108 నెంబరుకు ఫోన్ చేస్తే వారు అవసరమయితే ఫైరింజన్, అంబులెన్స్, పోలీసులకు సమాచారం అందిస్తారు. లేక సెయింట్ జాన్స్ అంబులెన్స్ వారిని సంప్రదించాలి. వారు వెంటనే వచ్చి అవసరమయిన సహాయం చేస్తారు. కాబట్టి ప్రమాదాలు, అనారోగ్యానికి గురికాకుండా అందరూ తమ తమ పరిధిలో భద్రతా చర్యలు తీసుకోవాలి. అయినా అనుకోకుండా ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స నిర్వహించాలి. ప్రమాద సమయాలలో సహాయానికి ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించుకోవాలి. వీటన్నింటిపై అవగాహన పెంచుకోవాలి. ఆయా పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలి.

**ఆలోచించండి, చెప్పండి**

ప్రమాదం జరిగిందని తెలిసినప్పుడు ఏం చేయాలి?

మీరు పాఠశాలకు వచ్చేటప్పుడు రోడ్డు ప్రమాదాన్ని చూసారు. ఆ ప్రమాదం గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. మీరైతే ఏంచేస్తారు?

రోడ్డు మీద ప్రమాదాలు జరిగినప్పుడు చూసీ చూడనట్లు వెళ్ళిపోరాదు. తప్పనిసరిగా వెంటనే 108 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలి. ప్రమాదానికి గురైన వ్యక్తి వివరాలను తెలుసుకొని వారికి సంబంధించిన వారికి తెలియచేయాలి. మనం చేసే ఈ పనివల్ల ఒక వ్యక్తి ప్రాణాల్ని కాపాడినవాళ్ళమౌతాము.

**కీలక పదాలు**

| | | |
|---|---|---|
| భద్రతాచర్యలు | రక్తస్రావం | CPR |
| ప్రమాదాలు | ప్రకృతివైపరీత్యాలు | పక్షవాతం |
| భూకంపం | అగ్నిప్రమాదాలు | 108 వాహనం |
| వరదలు | ప్రథమ చికిత్స | గుండెపోటు |
| వడదెబ్బ | ప్రాణరక్షణ సూత్రాలు | పాయిజన్ |

SCERT, TELANGANA



## What we have learnt?



Y5N4J2

### 1. Conceptual Understanding

a) Why should we take safety measures?

b) When is first aid needed?

c) What precautions should be taken while on a journey?

d) Whom do you call if a house in your street is on fire? Why?

### 2. Questioning and Hypotheses

a) What questions will you ask to know more about 108 services?

b) What questions will you ask an electrician to know more about the care to be taken to avoid electric shocks.

c) A fire engine arrived at Ramu's house. Guess why.

d) What are the contents of a first aid box? Guess and confirm with a doctor.

### 3. Experiments - Field Observations

a) Keep some slates one above the other. Construct a house on it with small card board pieces. Pull out a slate. Observe what happens and write.

b) Analyse the reasons for any accident which took place in your locality.

c) Visit an office, a cinema hall or an industry nearby. Observe the safety measures taken. Write about them.

### 4. Information Skills, Projects

a) Collect the details of recent flood / cyclone / road accident / fire accident from the news papers. Make an album and display. Discuss the reasons and preventions in groups.

SCERT, TELANGANA

## మనం ఏం నేర్చుకున్నాం?

U8P4F8

**1. విషయావగాహన:**

అ) భద్రతా చర్యలు ఎందుకు తీసుకోవాలి?

ఆ) ప్రథమ చికిత్స ఎప్పుడు అవసరం?

ఇ) ప్రయాణంలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలి?

ఈ) మీ వీధిలో ఇల్లు తగలబడి పోతుంటే మీరు ఎవరెవరికి ఫోన్ చేస్తారు? ఎందుకు?

**2. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం**

అ) 108 సేవల గురించి తెలుసుకొనుటకు మీరు ఏఏ ప్రశ్నలు అడుగుతారు?

ఆ) కరెంటు పని చేయడానికి వచ్చిన ఎలక్ట్రీషియన్‌ను కరెంట్ షాక్ తగలకుండా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడానికి ఏఏ ప్రశ్నలు అడుగుతావు?

ఇ) రాము ఇంటి ముందుకు ఫైర్ ఇంజన్ వచ్చింది. ఫైర్ ఇంజన్ ఎందుకు వచ్చి ఉంటుందో ఊహించండి.

ఈ) ప్రథమ చికిత్సపెట్టెలో ఏయే వస్తువులు ఉండాలి? ఊహించండి. డాక్టరును అడిగి నిర్ధారించుకోండి.

**3. ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు**

అ) కొన్ని పలకలను ఒక దానిపై ఒకటి ఉంచండి. వాటిపై చిన్న, చిన్న అట్ట ముక్కలతో ఇల్లు నిర్మాణం చేయండి. ఇపుడు పలకలో ఒక దానిని లాగండి. ఏం జరిగిందో పరిశీలించి రాయండి.

ఆ) మీ ప్రాంతంలో జరిగిన ఒక ప్రమాద సంఘటన గురించి తెలుసుకొని, కారణాలను విశ్లేషించండి.

ఇ) మీకు దగ్గరలోని కార్యాలయం / సినిమాహాలు / కర్మాగారాన్ని సందర్శించండి. ఎలాంటి భద్రతాచర్యలు తీసుకున్నారో పరిశీలించి, వివరాలు రాయండి.

**4. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు**

అ) ఇటీవల జరిగిన వరద/తుఫాను/రోడ్డు ప్రమాదాలు/అగ్ని ప్రమాదాలు వంటి వాటి వివరాలు దిన పత్రికల నుండి సేకరించి ఆల్బమ్ తయారుచేసి ప్రదర్శించండి. కారణాలు, నివారణ చర్యలను గురించి జట్లలో చర్చించండి.

SCERT, TELANGANA

b) Collect the following details from health worker/hospital.

| Accidents in a month | First aid given | Suggestions given after first aid | Present status of health |
|---|---|---|---|
| | | | |

c) Collect the names of the officers and their cell numbers concerning emergeney services i.e., 108, 104, fire engine, hospital, ambulance, electricity office, police station etc.

**5. Communication through Mapping Skills, drawing pictures and making models**

Draw pictures of a fire engine and 108 vehicle.

**6. Appreciation, Values and Creating Awareness towards Bio-diversity**

a) Why should we appreciate the services of 108 staff?

b) What kind of help would be appreciated in case of natural calamities (floods, cyclone, fire accidents)? How can you help the victims?

c) What is the need for first aid? What can you do if you learn it?

d) Ramesh's grandfather was bitten by a snake. His father took him to a wizard (manthragadu). What would you do if you were in his place? Why?

## I can do these

1. I can talk about safety measures. I can explain about safety measures at different places. Yes / No
2. I can ask questions to know more about the details of 108 and 104 vehicles. Yes / No
3. I can observe and record the details of an accident. Yes / No
4. I can collect the details from health worker/hospital. I can collect the emergency services phone numbers. Yes / No
5. I can help in case of a natural calamity. Yes / No

SCERT, TELANGANA

ఆ) ఆరోగ్య కార్యకర్త నుండి కింది వివరాలు సేకరించండి.

| నెల రోజులలో జరిగిన ప్రమాదాలు | అందించిన ప్రథమ చికిత్స | ప్రథమ చికిత్స అనంతరం ఇచ్చిన సూచనలు | ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి |
|---|---|---|---|
| | | | |

ఇ) అత్యవసర సర్వీసులు అనగా 108, 104, ఫైరింజన్లు, ఆసుపత్రి, అంబులెన్స్, విద్యుచ్ఛక్తి కార్యాలయం, పోలీస్ స్టేషన్ మొదలగు కార్యాలయాలు, ఆ అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు సేకరించండి.

**5. పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావ ప్రసారం**

ఫైర్ ఇంజన్, 108 వాహనాల బొమ్మలు గీయండి.

**6. ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహకల్గి ఉండడం**

అ) 108 సిబ్బంది సేవలను ఎందుకు ప్రశంసించాలి?

ఆ) ప్రకృతి వైపరీత్యాలు (తుఫాను, వరదలు, అగ్ని ప్రమాదాలు) సంభవించినప్పుడు ఎలాంటి సహాయం అందిస్తే మీరు అభినందిస్తారు? మీరైతే ఎలాంటి సహాయం చేస్తారు?

ఇ) ప్రథమ చికిత్స అవసరం ఏమిటి? నీవు నేర్చుకుంటే కలిగే లాభం ఏమిటి?

ఈ) రమేష్ వాళ్ళ తాతకు పాము కాటు వేసింది వాళ్ళ నాన్న మంత్రం వేసే వారి దగ్గరకు తీసుకువెళ్ళారు. మీరైతే ఏం చేస్తారు? ఎందుకు?

## నేను ఇవి చేయగలను

1. భద్రతా చర్యల గురించి చెప్పగలను. భద్రతా చర్యలు ఎక్కడ, ఎలా తీసుకోవాలో వివరించగలను. — అవును / కాదు
2. 108, 104 వాహనాలకు చెందిన వివరాలు తెలుసుకొనుటకు ప్రశ్నలడగగలను. — అవును / కాదు
3. ప్రమాద స్థలాలలోని వివరాలను పరిశీలించి నమోదు చేయగలను. — అవును / కాదు
4. ఆరోగ్యకార్యకర్తల నుండి వివరాలు సేకరించగలను. అత్యవసర సేవలకు చెందిన ఫోన్ నంబర్లను కూడా సేకరించగలను. — అవును / కాదు
5. ప్రకృతి వైపరీత్యం కల్గినప్పుడు నేను కూడా సహాయ సహకారాలు అందించగలను. — అవును / కాదు

SCERT, TELANGANA

# 12  HISTORICAL SITES - WANAPARTI FORT

## 12.1. Observe the picture and discuss

W5M4J6


Golkonda Fort, Hyderabad


Orugallu Fort, Warangal


Devarakonda Fort, Nalgonda District


Domakonda Fort, Kamareddy District


Bhuvanagiri Fort, Yadadri District


Ramgiri Khila, Peddapalli District

- Do you know any of the above forts? Where they are located? Do you have any such forts in your district?
- How do you feel, when you see the above pictures? Did you ever visit any such place?
- What information do we get either by visiting them or by reading about them?
- Identify the above forts / sites on a map of our state.

# 12  చారిత్రక కట్టడాలు – వనపర్తికోట

## 12.1. చిత్రాలను చూడండి. ఆలోచించి చెప్పండి.

A4G6B3


గోల్కొండ కోట, హైదరాబాదు


ఓరుగల్లు కోట, వరంగల్లు


దేవరకొండ కోట, నల్గొండ జిల్లా



దోమకొండ, కామారెడ్డి జిల్లా


భువనగిరి కోట, యాదాద్రి జిల్లా


రామగిరి ఖిల్లా, పెద్దపల్లి జిల్లా

- చిత్రంలోనివి మీకు తెలుసా? అవి ఎక్కడ ఉన్నాయి? మీ జిల్లాలో ఇలాంటివి ఉన్నాయా?
- వీటిని చూస్తే మీకెలా అనిపిస్తున్నది? ఇలాంటివి మీరెప్పుడైనా చూసారా?
- వీటిని చూడడం ద్వారా లేదా వీటి గురించి చదవడం ద్వారా మనకు ఏ విషయాలు తెలుస్తాయి?
- పైవి ఎక్కడెక్కడ ఉన్నాయో మన రాష్ట్ర పటంలో గుర్తించండి.

## 12.2. Wanaparti Fort

The house we live in, the clothes we wear, the food we eat, the traditions we follow, etc., reflect our culture. The facilities we are enjoying now were not there in the past. Similarly there will be many changes occurring in the time to come. It is very interesting to know about the events and specialities of the past. It is called history. We can know the happenings of that time through the monuments on rocks or from books written (literature) during that period.



There are many forts symbolizing the history of Telangana State. Orugallu, Gadwal, Golconda, Rachakonda, Devarakonda, Bhuvanagiri, Domakonda, Wanaparti, etc., are very famous forts. Kings in those days used to construct forts for protection from enemies or as a symbol of their victories. They stand as an evidence to the hundreds of year of history. Shall we know more about the kings who ruled us and the forts they built?

SCERT, TELANGANA

**Collect...**



Find out the story behind the name of your village/city from your elders.

Write the names of the historical monuments in and around your village/city.

## 12.2. వనపర్తి కోట

మన నివసించే ఇల్లు, ధరించే బట్టలు, తినే ఆహారం, ఆచరించే పద్ధతులు మొదలైనవన్నీ మన సంస్కృతిని తెలియచేస్తాయి. ఇప్పుడు మనం అనుభవిస్తున్న సౌకర్యాలు గతంలో ఉండేవి కావు. అలాగే రాబోయే కాలంలో ఇంకా ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. గడిచిన కాలంలో జరిగిన సంఘటనలు, విశేషాలు తెలుసుకోవడం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దీనినే చరిత్ర అంటారు. పూర్వ కాలంలో నిర్మించిన కట్టడాలు, శిలాశాసనాలు, రాసిన గ్రంథాలు మనకు అప్పటి సంగతులను తెలియజేస్తాయి.



మన తెలంగాణ రాష్ట్ర చరిత్రకు ఆనవాళ్లుగా ఎన్నో కోటలు ఉన్నాయి. ఓరుగల్లు, గద్వాల్, గోల్కొండ, రాచకొండ, దేవరకొండ, భువనగిరి, దోమకొండ, వనపర్తి మొదలైన కోటలు ఎంతో పేరుగాంచాయి. ఆనాటి రాజులు శత్రువుల నుండి రక్షణ కోసం, తాము సాధించిన విజయాలకు గుర్తుగా కోటలను నిర్మించేవారు. ఇవి కొన్ని వందల సంవత్సరాల చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తాయి. గతంలో మనల్ని పాలించిన రాజులు, వారు కట్టించిన కట్టడాల గురించి తెలుసుకొందామా!

**సేకరించండి...**



మీ ఊరికి ఆ పేరు ఎలా వచ్చిందో పెద్దలను అడిగి తెలుసుకోండి.

మీకు దగ్గరలో గల చారిత్రక కట్టడాల పేర్లు రాయండి.

SCERT, TELANGANA

## 12.3. Wanaparti Fort - History

The fort seen in the picture is the Wanaparti Fort. It is in Wanaparti district of our State. Wanaparti is 150 Kms away from Hyderabad. There used to be many forests. Hence, the name Wanaparti (vanam – forest).



Where are the other forts? Who built them?

| Monument | District | Built by |
|---|---|---|
| Orugallu | Warangal | The Kakatiyas |
| Gadwal | Jogulamba | Somanadri |
| Golconda | Hyderabad | Quli Qutub Shah |
| Rachakonda | Nalgonda | Recharla Singama Nayaka |
| Domakonda | Kamareddy | The Kamineni Dynasty |
| Bhuvanagiri | Yadadri | Tribhuvana Malla Vikramaditya |
| Devarakonda | Nalgonda | Recharla PadmaNayaka |
| Khammam Qila | Khammam | The Kakatiyas |
| Medak Qila | Medak | Prathaparudra |
| Falaknuma | Hyderabad | Sir Viquar-Ul-Umra |

SCERT, TELANGANA

## 12.3. వనపర్తి కోట - చరిత్ర

చిత్రంలో కనిపిస్తున్నదే వనపర్తి కోట. ఇది మన రాష్ట్రంలో వనపర్తి జిల్లాలో ఉంది. వనపర్తి హైదరాబాదుకు 150 కి.మీ. దూరంలో ఉంది. పూర్వం ఇక్కడ వనాలు ఎక్కువగా ఉండేవి కనుక ఈ ప్రాంతానికి వనపర్తి అనే పేరు వచ్చింది.



**ఏ కోట ఎక్కడ ఉంది? ఎవరు నిర్మించారు?**

| కట్టడం | జిల్లా | నిర్మించినవారు |
|---|---|---|
| ఓరుగల్లు | వరంగల్ | కాకతీయులు |
| గద్వాల | జోగులాంబ | సోమనాద్రి |
| గోల్కొండ | హైదరాబాద్ | కులీకుతుబ్ షా |
| రాచకొండ | నల్గొండ | రేచర్ల సింగమనాయకుడు |
| దోమకొండ | కామారెడ్డి | కామినేని వంశస్థులు |
| భువనగిరి | యాదాద్రి | త్రిభువన మల్లవిక్రమాదిత్యుడు |
| దేవరకొండ | నల్గొండ | రేచర్ల పద్మనాయకుడు |
| ఖమ్మం ఖిల్లా | ఖమ్మం | కాకతీయ రాజులు |
| మెదక్ కోట | మెదక్ | ప్రతాపరుద్రుడు |
| ఫలక్‌నుమా | హైదరాబాద్ | సర్ వికార్ ఉల్ ఉమ్రా |



SCERT TELANGANA

The founder of Wanaparti estate was Janum Veera Krishna Reddy. He lived in Patapalli in 1510 A.D. Later, he built a fort in Sugur near Patapalli and shifted his residence to Sugur. It was named the Sugur Estate from then onwards. The Sugur Estate was a subordinate kingdom under Golkonda Sultans. During those days, Golkonda was ruled by Sultan Quli Qutub Shah. The Estate rulers were called Reddy Rajulu (Reddy Kings).




The capital of the estate was changed from Patapalli to Sugur, from there to Peddajanam Peta, then to Kothakota, later to Srirangapuram. RamaKrishna Rao, one of the Reddy lords shifted the capital from Srirangapuram to Wanaparti in 1807 A.D. Wanaparti continued to be its capital until it merged in the Indian Union.

**Capitals of Wanaparti Estate**

Patapalli
↓
Sugur
↓
Peddajanam Peta
↓
Kothakota
↓
Srirangapuram
↓
Wanaparti

**Think and say**

Why did the Kings in the past shifted the capital from one place to another?

How many years back was the fort constructed ?

SCERT, TELANGANA

వనపర్తి సంస్థానానికి మూల పురుషుడు జనుం వీరకృష్ణా రెడ్డి. మొదట ఇతడు క్రీ.శ. 1510లో పాతపల్లిలో నివాసం ఉండేవారు. తరవాత పాతపల్లికి దగ్గరలోని సూగూరులో కోట నిర్మించి, నివాసాన్ని సూగూరుకు మార్చారు. ఆనాటి నుండి దానికి సూగూరు సంస్థానం అనే పేరు వచ్చింది. ఆ సంస్థానం గోలకొండ సుల్తానులకు లోబడి సామంత రాజ్యంగా ఉండేది. గోలకొండను ఆనాడు సుల్తాన్ కులీ కుతుబుషా పాలిస్తుండేవారు. సంస్థానాధీశులను రెడ్డి రాజులు అని పిలిచేవారు.




పాతపల్లిలో ప్రారంభమైన సంస్థానం యొక్క రాజధాని సూగూరుకు అక్కడి నుండి పెద్దజనంపేటకు తర్వాత కొత్తకోటకు అక్కడి నుంచి శ్రీరంగపురానికి మారింది. రెడ్డి ప్రభువులలో ఒకరైన రామకృష్ణారావు క్రీ.శ. 1807లో శ్రీరంగాపురం నుంచి రాజధానిని వనపర్తికి మార్చారు. అప్పటి నుండి సంస్థానము ఇండియన్ యూనియన్‌లో విలీనమయ్యే వరకు వనపర్తి రాజధానిగా కొనసాగింది.

**వనపర్తి సంస్థాన రాజధానులు**

పాతపల్లి
↓
సూగూరు
↓
పెద్దజనంపేట
↓
కొత్తకోట
↓
శ్రీరంగాపురం
↓
వనపర్తి

**ఆలోచించండి, చెప్పండి**

పూర్వపు రాజులు రాజధానిని ఒకచోట నుంచి మరొక చోటికి ఎందుకు మార్చేవారు?

కోట నిర్మించి ఇప్పటికి ఎంతకాలమైందో లెక్కించండి.

Out of fifteen generations that ruled the Wanaparti estate from 1510 A.D. to 1948 A.D., there were seventeen kings and six queens. The kings of this estate worked hard for the development of agriculture. They constructed 7 huge tanks in the villages that fall under the range of the estate. They were called 'Seven Seas' (Saptha Samudralu) They provided irrigation facilities to thousands of acres of land. Drinking water needs were also served by the tanks.



**Do you know?**

- After India became independent, Sardar Vallabhbhai Patel merged all the estates in the Indian Union. The smaller estates in our state were also merged.
- The Nizam's estate was the last to be merged in the Indian Union.

## Seven Seas (Sapta Samudras)

1. Sankara Sea - Kanayapalli
2. Ranga Sea - Sri Rangapuram
3. Veera Sea - Thatipamula
4. Mahabhupal Sea - Pebberu
5. Krishna Sea - Sankireddypalli
6. Gopala Sea - Velturu
7. Rama Sea - Rayinpeta

SCERT, TELANGANA

వనపర్తి సంస్థానాన్ని క్రీ.శ. 1510 నుండి క్రీ.శ. 1948 వరకు 15 తరాల రాజులు పాలించారు. పదిహేను తరాలలో పదిహేడు మంది రాజులు, ఆరుగురు రాణులు పాలించారు.

ఈ సంస్థాన రాజులు వ్యవసాయాభివృద్ధి కోసం బాగా కృషిచేసినారు. సంస్థాన పరిధిలో ఉండే గ్రామాలలో 7 పెద్ద చెరువులను తవ్వించారు. వీటిని సప్త సముద్రాలుగా పిలిచేవారు. వేల ఎకరాల భూమికి సాగునీటి వసతి కల్పించారు. ఈ చెరువులు గ్రామాలలో త్రాగునీటి అవసరాలు తీర్చేవి.



**మీకు తెలుసా !**

- భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత సర్దార్ వల్లభాయి పటేల్ సంస్థానాలన్నింటిని ఇండియన్ యూనియన్‌లో కలిపేశారు. మన రాష్ట్రంలో ఉన్న చిన్న చిన్న సంస్థానాలన్ని కలిసిపోయాయి.
- దేశంలో చివరిగా విలీనమైనది నిజాం సంస్థానం.

## సప్త సముద్రాలు

| | | |
|---|---|---|
| 1. శంకర సముద్రం | - | కానాయపల్లి |
| 2. రంగ సముద్రం | - | శ్రీరంగపురం |
| 3. వీర సముద్రం | - | తాటిపాముల |
| 4. మహాభుపాల్ సముద్రం | - | పెబ్బేరు. |
| 5. కృష్ణా సముద్రం | - | సంకిరెడ్డి పల్లి |
| 6. గోపాల సముద్రం | - | వెల్టూరు |
| 7. రామ సముద్రం | - | రాయిన్‌పేట |

SCERT TELANGANA

### Think and say

Discuss in the class why were these called "the seven seas".

**Do you know?**

- Raja Rameshwara Rao, one of the rulers of the Wanaparti Estate constructed Sarala Sagar after his mother Saraladevi. Its speciality is that the gates of this tank open by themselves once the tank is full. This is called 'syphon' system. It is the first of its kind in Asia.

## 12.4. Arts

The Reddy Kings had a good taste in arts. Many colourful designs are found on the walls and the roofs of the buildings constructed by them. Even today, those designs are intact. They brought men and material from Germany to make those designs. It reflects the artistic grandeur of those days. They encouraged music, dance and handicrafts as well.





### Think and say

Look at the roofs given above. What is the difference between the roofs in the forts and the roofs in our houses?

Look at the pictures on the previous pages. How is their construction?

What are the things used mostly in their construction?

Why do you think they used those things?

SCERT TELANGANA

**ఆలోచించండి, చెప్పండి**

వీటిని సప్త సముద్రాలుగా ఎందుకు పిలిచేవారో తరగతిలో చర్చించండి.

**మీకు తెలుసా !**

- వనపర్తి సంస్థానాధీశులలో ఒకరైన రాజా రామేశ్వరరావు తన తల్లి సరళాదేవి పేరు మీదుగా సరళా సాగర్ నిర్మించారు. దీని ప్రత్యేకత ఏమిటంటే చెరువు నిండినపుడు గేట్లు వాటాంతటవే తెరుచుకుంటాయి. దీన్నే సైఫాన్ సిస్టమ్ అంటారు. ఈ విధమైన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన చెరువులలో ఆసియా ఖండంలోనే మొట్టమొదటిదిగా పేరు పొందింది.

## 12.4. కళలు :

రెడ్డి ప్రభువులు చక్కని కళాభిరుచి కలవారు. వీరు నిర్మించిన భవనాల గోడలకు, పై కప్పులకు రంగులతో అనేక రకాల డిజైన్లు వేయించారు. అవి ఈనాటికీ చెక్కు చెదరలేదు. జర్మనీ నుండి సామగ్రిని, కళాకారులను తెప్పించి వీటిని రూపొందించారు. అది ఆనాటి కళావైభావానికి ప్రతీకగా చెప్పవచ్చు. వీరు సంగీతం, నాట్యం, హస్తకళలను కూడా ప్రోత్సహించారు.




**ఆలోచించండి, చెప్పండి**

పై కప్పులను చూసారు కదా! వీటి పై కప్పులకు మన ఇంటి పైకప్పులకు ఉన్న తేడాలు ఏమిటి?

ముందు పేజిలోని చిత్రం చూడండి. నిర్మాణం ఎలా ఉంది?

వీటి నిర్మాణంలో వేటిని ఎక్కువగా ఉపయోగించారు?

ఎందుకు ఉపయోగించి ఉంటారు?

SCERT TELANGANA





**Think and say**

Why did they build battlements in the fort?

Why are there holes in the battlement?

What is the use of fort wall?

## 12.5. Temples

The Wanaparti kings built many temples. King Bahiri Gopala Rao visited the temples in Tirupati, Kanchi and Srirangapatnam and built Sri Ranganayaka Swamy temple in Sri Rangapuram. It stands as a proof to the wonderful sculpture during those days. This temple is called as Northern Sri Ranga Kshetra.



Sri Ranganayaka Swamy Temple

**Think and say**

List out the 'do's' and 'don'ts' to be followed when we visit, ancient / old monuments

What is the greatness of those ancient monuments?

SCERT, TELANGANA





**ఆలోచించండి, చెప్పండి**

కోటగోడకు మధ్యలో బురుజులు ఎందుకు కట్టారు? ఆలోచించండి.

బురుజుకు అక్కడక్కడ రంధ్రాలు ఎందుకున్నాయి?

కోటగోడ వలన ఉపయోగం ఏమిటి?

## 12.5. దేవాలయాలు

వనపర్తి రాజులు అనేక దేవాలయాలను కట్టించారు. వారిలో బహిరి గోపాలరావు తిరుపతి, కంచి, శ్రీరంగపట్నాలలోని దేవాలయాలను సందర్శించి శ్రీరంగాపురంలో శ్రీరంగ నాయక స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఇది అద్భుత శిల్పకళకు నిదర్శనంగా నిలిచింది. ఈ దేవాలయం ఉత్తర శ్రీరంగక్షేత్రంగా పిలువబడుచున్నది.


శ్రీరంగ నాయకస్వామి ఆలయం

**ఆలోచించండి, చెప్పండి**

దర్శనీయ స్థలాలు, పురాతన కట్టడాలకు వెళ్ళినప్పుడు మనం చేయకూడని పనులు ఏమిటి?

ఆనాటి పురాతన కట్టడాల గొప్పతనం ఏమిటి?



SCERT, TELANGANA

**Do this**



When you visit a monument or a temple observe the pictures on their roofs and the walls.

Find out who built those monuments and what are those art forms known as?

**Think and say**

What is the greatness of ancient temples?

When compared with the temples of past what differences do you observe in the temples of present day?

Some ancient temples are in a dilapidated condition. Why are they so? What can we do to preserve them?

## 12.6 Literary Service

Among the Reddy Kings Bahiri Gopala Rao was a scholar in eight languages. Hence he was called "Ashta Bhasha Kovidulu" (expert in eight languages). Among the kings of the estate, many were not only patrons of literature but were poets themselves. Pavuram Rangacharyulu of this Estate, was the author of more than a hundred books. He participated in the literary discussions with Tirupati Venkata Kavulu. Kadukuntla Papa Shastri, author of Bhramarambika Samvadam, Anumula Venkata Subrahmanya Shastri, author of Sri Krishna Charitra Sangraham and Kavyagutcham were known as great poets of the Estate.

## 12.7 Administration

The kings of the estate used to measure the lands and then impose tax accordingly. They divided the estate into three parts. They are: 1) Sugur region 2) Wanaparti region 3) Keshampeta region. They possessed a powerful army. Southern borders of Nizam's kingdom were protected by this army.

**Do you know?**

- Sugur Sikkas : The Nizam King Sikandar Shah permitted Ramakrishna Rao to print coins independently. They were valid not only in the Wanaparti Estate but also in the Nizam's kingdom. These were named as Sugur Sikkas (Sugur coins).

SCERT, TELANGANA

**ఇలా చేయండి**



మీరు ఏదైనా భవనాన్ని గానీ దేవాలయాన్ని గానీ చూచినప్పుడు అక్కడి గోడలు పైకప్పులపై ఉండే చిత్రాలను జాగ్రత్తగా పరిశీలించండి.

ఆ కట్టడాలను ఎవరు నిర్మించారో, ఆ కళారూపాలను ఏమంటారో తెలుసుకోండి.

**ఆలోచించండి, చెప్పండి**

ప్రాచీన దేవాలయాల గొప్పతనమేమిటి?

నాటి దేవాలయాలతో పోలిస్తే ఈనాటి దేవాలయాలకు గల తేడాలేమిటి?

కొన్ని ప్రాచీన దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నాయి కదా! ఇలా ఎందుకు ఉన్నాయి? వీటిని మనం ఎలా రక్షించుకోవాలి.

## 12.6. సాహిత్యసేవ

రెడ్డి ప్రభువులలో బహిరి గోపాలరావు ఎనిమిది భాషలలో పాండిత్యం ఉండడంవలన ఆయనను "అష్టభాషాకోవిదులు" అని పిలిచేవారు. ఈ సంస్థాన ప్రభువులు అనేక మంది సాహిత్యపోషకులే కాకుండా స్వయంగా కవులు కూడా వనపర్తి సంస్థానంలో ఉన్న పావురం రంగాచార్యులు శతాధిక గ్రంథకర్త. ఇతడు తిరుపతి వెంకట కవులతో సాహిత్య సంవాదాలలో పాల్గొన్నారు. భ్రమరాంబికా సంవాదం రచించిన కడుకుంట్ల పాపశాస్త్రి, శ్రీకృష్ణ చరిత్ర సంగ్రహం, కావ్యగుచ్ఛం గ్రంథాలు రాసిన అనుముల వేంకటసుబ్రమణ్యశాస్త్రి వనపర్తి సంస్థానం గొప్ప కవులుగా పేరుగాంచినవారు.

## 12.7. పరిపాలన

వీరి సంస్థానంలోని భూములను కొలిచి, వాటికి తగినట్లుగా పన్నులను నిర్ణయించేవారు. వీరు సంస్థానమును మూడు భాగాలుగా విభజించారు. అవి : 1. సూగూరు ప్రాంతం, 2. వనపర్తి ప్రాంతం, 3. కేశంపేట ప్రాంతం. ఈ ప్రభువులకు శక్తివంతమైన సైన్యం ఉండేది. నిజాం రాజ్యం దక్షిణ సరిహద్దులను ఈ సైన్యం సురక్షితంగా కాపాడుతూ ఉండేది.

**మీకు తెలుసా !**

- **సూగూరు సిక్కాలు** : నిజాం రాజు సికిందర్‌షా రామకృష్ణారావుకు స్వతంత్రంగా నాణేలు ముద్రించడానికి అనుమతినిచ్చాడు. ఈ నాణేలు వనపర్తి సంస్థానంలోనే కాక నిజాం రాజ్యంలో కూడా చెల్లుబాటు అయ్యేవి. వీటికే సూగూరు సిక్కాలు అని పేరు.



SCERT TELANGANA

## Keywords

| | | |
|---|---|---|
| monuments | taxes | battlements |
| fort | tower | hall (mandapam) |
| estate | tanks | sugur sikkas |
| sea | history | handicrafts |

## What we have learnt?

### 1. Conceptual Understanding

C1E6F1

a) How did the Wanaparti Fort get its name?

b) What were the seven seas?

c) Classify the lands in the range of the Wanaparti Estate.

d) Describe the services rendered by the Wanaparti kings to literature.

e) Why were forts built?

### 2. Questioning and Hypothesis

Latha visited the Golconda Fort with her uncle. What questions she might have asked to know more about the fort?

### 3. Experiments - Field Observations

a) Visit any building or ancient temple nearby, observe and write a note about it.

b) The Archeological Department displays a board at the historical sites and temples. Read and explain such boards to your friends.

### 4. Information skills, Projects

Collect the details about the historical buildings or the old temples of your district, in detail and tabulate it.

SCERT, TELANGANA

## కీలక పదాలు

| | | |
|---|---|---|
| కట్టడాలు | పన్నులు | బురుజులు |
| కోట | గోపురాలు | మండపం |
| సంస్థానం | చెరువులు | సూగూరు సిక్కాలు |
| సముద్రం | చరిత్ర | హస్తకళలు |

## మనం ఏం నేర్చుకున్నాం?

**1. విషయావగాహన:**

B8T2G4

అ) వనపర్తి కోటకు ఆపేరు ఎలా వచ్చింది?

ఆ) సప్త సముద్రాలు అని వేటిని పిలిచారు?

ఇ) వనపర్తి సంస్థాన పరిధిలోని భూములను వర్గీకరించండి?

ఈ) వనపర్తి ప్రభువులు సాహిత్యానికి చేసిన సేవలను వర్ణించండి.

ఉ) కోటలు ఎందుకు కట్టారు?

**2. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం**

లత గోల్కొండ చూడడానికి మామయ్యతో వెళ్ళింది. గోల్కొండ కోట గురించి తెలుసుకొనుటకు లత ఏ ఏ ప్రశ్నలు అడిగి ఉంటుంది?

**3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు**

అ) మీ సమీపంలోని ఏదైనా ఒక కట్టడం లేదా ప్రాచీన దేవాలయం దగ్గరకు వెళ్ళండి. అక్కడ ఏమేమున్నాయో పరిశీలించి రాయండి.

ఆ) దేవాలయాలవద్ద, పురాతన కట్టడాలవద్ద పురావస్తు శాఖకు చెందిన ఒక బోర్డు ఉంటుంది. దానిపైన ఏయే విషయాలు రాసుంటాయో పరిశీలించండి. చెప్పండి.

**4. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు**

మీ జిల్లాలోని ప్రాచీన కట్టడాల వివరాలు లేదా కోటల వివరాలు సేకరించండి. వాటి వివరాలతో పట్టిక తయారుచేయండి.

SCERT, TELANGANA

**5. Communication through Mapping Skills, Drawing Pictures and Making Models**

a) Draw the design of any roof.

b) Point out Mahabubnagar and Wanaparti on a map of Telangana

c) Make a model of any fort using clay.

d) You had a look at the forts in the beginning of the lesson. Mark them on a map of Telangana. Mark the districts, where the forts were built.

**6. Appreciation, Values and Creating Awareness towards Bio-diversity**

a) What important aspects of Wanaparti Fort attracted you? Why?

b) The construction of the fort involved the labour of many people. Write a note appreciating their hard work.

c) Is it necessary to preserve historical buildings? Give reasons.

d) State the precautions you take when you visit the historical places?

e) How can we protect these places?

f) Name the materials used in building the forts. Where do they get them from?

**I can do these**

| | | |
|---|---|---|
| 1. | I can explain about the importance of the ancient buildings and forts. | Yes / No |
| 2. | I can ask questions to know more about the ancient buildings. | Yes / No |
| 3. | I can seek and tabulate the information about these buildings. | Yes / No |
| 4. | I can mark historical sites on a map of Telangana. | Yes / No |
| 5. | I can prepare sketches of these places and can make models too. | Yes / No |
| 6. | I can explain the necessity of preserving the historical buildings. | Yes / No |



SCERT, TELANGANA

**5. పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావ ప్రసారం**

అ) భవన పైకప్పు బొమ్మ గీయండి.

ఆ) తెలంగాణ పటంలో మహబూబ్‌నగర్, వనపర్తిలను గుర్తించండి.

ఇ) మట్టితో ఏదైనా కోట నమూనాను తయారుచేయండి.

ఈ) పాఠం ప్రారంభంలోని కోటలను చూసారు కదా! అవి ఏయే జిల్లాల్లో ఉన్నాయో తెలంగాణ పటంలో గుర్తించండి.

**6. ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహకల్గి ఉండడం**

అ) వనపర్తి కోటలో ఏ అంశాలు మిమ్మల్ని బాగా ఆకట్టుకున్నాయి? ఎందుకు?

ఆ) కోట నిర్మాణంలో ఎంతోమంది శ్రమ దాగి ఉంటుంది. వారి శ్రమను ప్రశంసిస్తూ రాయండి.

ఇ) చారిత్రక కట్టడాలను సంరక్షించుకోవడం అవసరమా? చర్చించండి.

ఈ) నీవు చారిత్రక కట్టడాలను సందర్శించినపుడు ఏ అంశాలకు ప్రాధాన్యత ఇస్తావు?

ఉ) పురాతన కట్టడాలను ఎలా కాపాడు కోవాలి?

ఊ) కోటలు కట్టడానికి ఉపయోగించిన సామాగ్రి ఏంటి? అది ఎక్కడ లభ్యమవుతుంది?

## నేను ఇవి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | ప్రాచీన కట్టడాల కోటలు ప్రాధాన్యతను వివరించగలను. | అవును / కాదు |
| 2. | ప్రాచీన కట్టడాల గురించి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడగగలను. | అవును / కాదు |
| 3. | ప్రాచీన కట్టడాల వివరాలను తెలుసుకొని పట్టిక తయారుచేయగలను. | అవును / కాదు |
| 4. | ప్రాచీన కట్టడాలు ఉన్న ప్రాంతాలను తెలంగాణ పటంలో గుర్తించగలను. | అవును / కాదు |
| 5. | ప్రాచీన కట్టడాల బొమ్మలు గీసి నమూనాలు తయారుచేయగలను. | అవును / కాదు |
| 6. | ప్రాచీన కట్టడాలను కాపాడుకోవలసిన అవసరాన్ని వివరించగలను. | అవును / కాదు |



SCERT, TELANGANA

# 13  ENERGY 

## 13.1. Observe the pictures, think and say

M3U3V6











- Name the vehicles in the picture. How do they run ?
- What is needed to pull cycles, rikshaws, bullock carts, etc.?
- What is needed for operating cars, motorcycles, vans and autos?
- There are two trains in the picture. Which fuel does the first train run on? Which fuel does the second train run on?

Vehicles need fuels like petrol and diesel to run. Some vehicles like bullock carts and rikshaws do not need fuel. We pull them with energy obtained from eating food. Vehicles and machines work with the help of fuels like petrol, diesel and also with electricity and gas. The food we take gives us energy. Fuels provide energy to vehicles or machines. Energy is needed by humans, machines and vehicles to move and work.

SCERT TELANGANA

# 13  శక్తి 

## 13.1 చిత్రాలను చూడండి. ఆలోచించి చెప్పండి.

E7Y9M3



- చిత్రంలో ఏ వాహనాలున్నాయి? ఏవి ఎలా నడుస్తాయి?
- సైకిలు, రిక్షా, తోపుడు బండి, ఎడ్లబండి మొదలగునవి లాగడానికి ఏమి అవసరం?
- కారు, సైకిలు మోటరు, వ్యాను, ఆటో మొదలగునవి నడవడానికి ఏమి అవసరం?
- చిత్రంలో రెండు రైళ్ళున్నవి కదా! మొదటి రైలు దేనివల్ల నడుస్తుంది, రెండో రైలు దేనివల్ల నడుస్తుంది?

వాహనాలు నడవడానికి పెట్రోలు, డీజిలు వంటి ఇంధనాలు అవసరం. ఎడ్ల బండి, రిక్షా వంటి వాహనాలకు ఇంధనాలు అవసరం లేదు. మనమే మనకున్న శక్తివల్ల వాటిని లాగడం లేదా నడపడం చేయగలుగుతున్నాం. వాహనాలు, కొన్ని వస్తువులు కూడా డీజిలు, పెట్రోలు వంటి ఇంధనంతోపాటు విద్యుచ్ఛక్తి, గ్యాసుతో కూడా పనిచేస్తాయి. మనం తీసుకొనే ఆహారంవల్ల మనకు శక్తి లభించిన విధంగానే వాహనాలకు లేదా వస్తువులకు వాటికి ఉపయోగించే ఇంధనాలవల్ల శక్తి లభిస్తుంది. పనులు జరగడానికి, వాహనాలు నడవడానికి లేదా వస్తువులు పనిచేయడానికి శక్తి అవసరం.

SCERT TELANGANA

## 13.2. What do these need?










### Think and say

What are the things in the picture above?

What does a fan need to rotate?

What does a torch need to light?

How are chillies dried?

What are the different stoves seen in the picture above? What is needed to light them?

How does an iron box get heated?

Some gadgets need electricity, some depend on solar energy, and some others need fuels to get the energy needed for them to work. Energy is the basis for all operations, work and movements. Energy is used for many different purposes and in different forms.

### Group work



Write about some activities where you use energy?

What are the forms of energy?

Which energy resources do not deplete even after we use them?

Which energy resources deplete when used continuously?

SCERT, TELANGANA

## 13.2 వీటికి ఏమి అవసరం?










### ఆలోచించండి, చెప్పండి

పై చిత్రంలో ఏమేమున్నాయి?

ఫ్యాను తిరగటానికి ఏం కావాలి?

టార్చిలైటు వెలగటానికి ఏమి అవసరం?

మిరపకాయలు ఎండటానికి కావలసినదేమిటి?

పై చిత్రాల్లో వంట చేయడానికి ఏయే పొయ్యిలు వాడుతున్నారు? ఇవి మండడానికి ఏమి అవసరం?

ఇస్త్రీపెట్టె ఎలా వేడెక్కుతుంది?

కొన్ని వస్తువులకు విద్యుచ్ఛక్తి అవసరమైతే మరికొన్నిటికి సౌరశక్తి, ఇంకొన్నిటికి ఇంధనాలు అవసరమౌతాయి. వీటివల్ల ఆయా వస్తువులు, సామగ్రి పనిచేయడానికి శక్తి లభిస్తుంది. ఇవన్నీ పని చేయటానికి మూలం శక్తి. ఈ శక్తి వివిధ రకాల వనరుల నుండి లభిస్తుంది. దీన్ని వివిధ రూపాలలో వినియోగిస్తాం.

### జట్టు పని



శక్తిని ఉపయోగించి పనిచేసేవాటిని రాయండి.

శక్తి ఏ రూపాల్లో ఉంటుంది?

ఎంత ఉపయోగించుకున్నా తరిగిపోని శక్తివనరులు ఏవి?

ఉపయోగిస్తే ఖర్చయ్యే శక్తివనరులు ఏవి?

SCERT, TELANGANA

## 13.3. Energy Resources

Energy is obtained from different sources like the sun, wind, water, petrol, diesel, kerosene, gas and coal etc. Among these petrol, diesel, kerosene, gas, coal, water etc., deplete when used repeatedly. Resources like sun, wind will never get exhausted. The world needs energy for many things. It is needed for all kinds of work and for survival. The need for energy resources is increasing day by day with an increase in the energy consumption.

### 13.3.1. Non - Renewable Resources

Energy that comes from burning fuels is called fuel energy. Coal, kerosene, gas, petrol, diesel etc are fuels. The energy obtained by burning these fuels is used to generate electricity, in transportation, in operating the various machines in industries and cooking in the houses etc. These fuels are extracted from the earth. Trees and animals which remain buried for lakhs of years inside the earth ultimately transform into fossil fuels. We are using these fuels, (petrol, coal and natural gas) in such huge quantities that in a couple of hundred years they will get exhausted. It will take lakhs of years for these fuels to form.

**Group work**



What can happen if coal reserves are used heavily? How do they deplete?

What can we use in place of non-renewable fuels?

What should we do to conserve non-renewable energy resources?

We should use the energy resources as carefully as possible. Instead of wood, natural gas must be used. Nowadays, gobar gas is produced from dung. We should save it also. We should save petrol and diesel as much as we can. Electricity also must be saved. We should not use electricity unnecessarily. Electricity saved is electricity produced. Reduce the use of fans, T.V.etc. Instead of using electricial appliances for household work, we can do the work ourselves manually and save fuel resources. In our state, electricity is mostly produced in hydroelectric stations or thermal power stations using coal and water as their basic resources. You can save these resources by saving electricity. It is our duty to conserve the non-renewable resources.

SCERT, TELANGANA

## 13.3 శక్తి వనరులు

శక్తి వనరులు వివిధ రకాలుగా లభిస్తున్నాయి. అవి సూర్యుడు, గాలి, నీరు, పెట్రోలు, డీజిలు, కిరోసిన్, గ్యాసు, బొగ్గు మొదలగునవి. వీటిలో పెట్రోలు, డీజిలు, కిరోసిన్, గ్యాసు, బొగ్గు, నీరు మొదలగునవి శక్తి వనరులు వినియోగిస్తే ఖర్చయిపోతాయి. గాలి, సూర్యుడు వంటి శక్తి వనరులు ఎంత ఉపయోగించుకొన్నా తరిగిపోవు. ఈ ప్రపంచానికి శక్తి అవసరాలు చాలా ఉన్నాయి. ఏ పని జరగాలన్నా, ఏ యంత్రం పనిచేయాలన్నా శక్తి వనరులను వినియోగించుకోక తప్పదు. వీటి అవసరం రోజురోజుకూ పెరుగుతున్నది. ప్రస్తుత పరిస్థితులలో శక్తివనరుల సరఫర సరిపోవడం లేదు. వినియోగ అవసరాలు పెరిగినందువల్ల శక్తివనరుల అవసరం బాగా పెరిగింది.

### 13.3.1 తరిగిపోయే శక్తులు

పదార్థాలను మండిచడం ద్వారా వచ్చే శక్తే ఇంధనశక్తి. వంటచెరకు, బొగ్గు, కిరోసిన్, గ్యాసు, పెట్రోలు, డీజిలు మొదలైనవి ఇంధనాలు. వీటిని మండించి వచ్చే శక్తితో విద్యుత్ తయారీ, వాహనాలు నడపటం, పరిశ్రమలలో యంత్రాలను పనిచేయించటం, ఇళ్ళల్లో వంట చేసుకోవడం మొదలైన పనులు చేస్తారు. ఈ ఇంధనాలను భూమి నుండి వెలికి తీస్తారు. లక్షల సంవత్సరాల క్రితం ఉన్న చెట్లు, జంతువులు భూమిలోపలకు చేరి ఇంధనాలుగా మారుతాయి. ఈ విధంగా భూమిలో లభించే ఇంధనాలు అనగా పెట్రోలు, బొగ్గు, సహజవాయువును మనం బయటికి తీసి వాడుతున్నాం. ఇవి ఇలా వాడుతుంటే కొన్ని సంవత్సరాలకి తరిగిపోతాయి. ఇవి మళ్ళీ తయారు

**జట్టు పని**



భూమిలో బొగ్గు నిల్వలు ఇలానే వాడుతుంటే ఏం అవుతుంది? ఎలా అయిపోతాయి?
మరి ఈ విధంగా వాడితే తరిగిపోయే ఇంధనాలకు బదులుగా ఏవి వాడవచ్చు?
తరిగిపోయే శక్తివనరులను కాపాడుకోడానికి మనమేం చేయాలి?

కావడానికి లక్షల సంవత్సరాలు పడుతుంది. అందుకే ఇలాంటి శక్తి వనరులను పొదుపుగా వాడడం అలవరచుకోవాలి. ప్రధానంగా వంటచెరకును వాడడం తగ్గించుకొని సహజవాయువును ఉపయోగించడం జరగాలి. సహజ వాయువును ఈ మధ్యకాలంలో పేడ నుండి కూడా ఉత్పత్తి చేస్తున్నారు. దీనిని "గోబర్ గ్యాస్" అంటారు. వీటిని కూడా పొదుపుగా వాడాలి. పెట్రోలు, డీజిలు వంటివి ఎంత పొదుపుగా వాడితే అంత మంచిది. విద్యుచ్ఛక్తిని కూడా పొదుపుగా వాడాలి. ఇంట్లో విద్యుచ్ఛక్తిని అనవసరంగా వినియోగించరాదు. ఫ్యాన్లను, టి.వి.ని, మొదలగువాటిని వీలైనంతమేరకు పొదుపుగా వాడాలి. గదిలో లేనప్పుడు, బయటకు వెళ్ళేటప్పుడు స్విచ్‌లు ఆపేయాలి. విద్యుత్తును పొదుపుచేస్తే ఉత్పత్తి చేసినట్లే. ఇంట్లో విద్యుత్‌తో పనిచేసే గృహోపకరణాలను వాడడం తగ్గించి మన పనులను మనమే చేసుకోవడం ద్వారా విద్యుత్తును ఆదా చేయవచ్చు. దీనివల్ల ఇంధన వనరులను కాపాడినవాళ్ళమవుతాము. మన రాష్ట్రంలో ఎక్కువగా విద్యుత్తు జల లేదా థర్మల్ విద్యుత్తు కేంద్రాలలో ఉత్పత్తి అవుతున్నది. దీనికి బొగ్గు, నీరు ప్రధానమైన వనరులు. విద్యుత్తును పొదుపుచేస్తే వీటిని కూడా పొదుపుచేసినట్లే. తరిగిపోయే శక్తివనరులను కాపాడడం మన బాధ్యత.

SCERT, TELANGANA

### 13.3.2. Renewable Resources

Fuels like coal, diesel, petrol, kerosene, gas etc., that are extracted from earth get exhausted as we use them. Sunlight, water and wind never get exhausted. These are called renewable resources. Let us know more about them.

## 13.4. Solar Energy

We use solar energy to dry clothes, grains and fish. Do you know that electricity can also be made using solar energy?



Solar street light

**Do you know?**

When sunrays fall on the solar cells they produce (current) electricity. We save the electricity in the battery and use when needed. Electricity produced during day time is stored in the batteries. This is used to light up the streets at night.

Following are the appliances that work with the help of solar energy. Observe.



Emergency lamp



Calculator



Solar heater



Solar car

SCERT, TELANGANA

## 13.3.2 తరిగిపోని శక్తి వనరులు

కోట్ల సంవత్సరాల నుండి ప్రసరిస్తున్న సూర్యకిరణాలు, గాలి వంటి వనరులను మనం ఎంత వాడుకున్నా తరిగిపోవు. భూమి నుండి వెలికితీసే బొగ్గు, పెట్రోలు, డీజిలు, కిరోసిను, గ్యాసు వంటివి వాడుకున్న కొద్దీ తరిగిపోతుంటాయి అని తెలుసుకున్నాం కదా! ఇలా తరిగిపోని వనరుల గురించి తెలుసుకుందాం.

## 13.4 సౌరశక్తి

మనం రోజూ బట్టలు ఆరవేయడానికి, ధాన్యం,చేపలు మొదలైనవి ఎండపెట్టడానికి సూర్యకిరణాలలోని శక్తిని ఉపయోగిస్తాం కదా! మరి, సౌరశక్తిని ఉపయోగించి కరెంటు (విద్యుత్తు)ను కూడా తయారుచేస్తారని మీకు తెలుసా?


సౌరశక్తితో వెలిగే వీధి దీపం

**మీకు తెలుసా ?**

సూర్యకిరణాలు సౌరఫలకాలపై పడినప్పుడు అవి వేడెక్కి విద్యుత్తును (కరెంటు) తయారుచేస్తాయి. ఆ విద్యుత్తును బ్యాటరీ నిలువ ఉంచుకుంటుంది. బ్యాటరీలో ఉన్న విద్యుత్తును అవసరమయినప్పుడు మనం వాడుకుంటాం. పగలు సూర్యరశ్మి ద్వారా తయారయ్యే విద్యుత్ బ్యాటరీలో నిల్వఉండి, రాత్రికి లైట్లు వెలగడానికి ఉపయోగపడుతుందన్నమాట.

సౌరశక్తిని ఉపయోగించుకుని పనిచేసే కొన్ని పరికరాలు కింది చిత్రంలో ఉన్నాయి. పరిశీలించండి.


ఎమర్జెన్సీల్యాంపు


కాలిక్యులేటర్


సోలార్ హీటర్


సోలార్‌కార్

SCERT, TELANGANA

## Group work



How is solar energy used in daily life?
Why should we use solar energy?
Write about the appliances that use solar energy

In our country, Gujarat uses solar energy to the maximum extent. Schools and government offices in this state use electric appliances that use solar energy. Radio, television and computer etc., can also be operated using solar energy.

## 13.5. Wind Energy



Wind means air. Does wind have energy? How can you say? How is the energy generated by wind used in our daily life? Look at the adjacent picture. It is a dynamo. When the cycle moves the bulb glows. This implies that the fast moving cycle tyres generate energy. Do you know that wind has the capacity to move and rotate things?

Look at the picture below.



### Think and say

Can you see the very big fans in the picture?

Do you know how they run? Where do you find them?

What are the uses of these fans?

The large fans move when wind blows. When these fans move, electricity is generated due to the energy of the wind. These wind mills are arranged where the wind blows fairly well like on hills or on sea shores. The energy that is generated is called wind energy. Wind has the capacity to push things. Wind energy is used to rotate the fans, to pull out from water wells.

SCERT, TELANGANA

**జట్టు పని**



నిత్య జీవితంలో సౌరశక్తి ఏ విధంగా ఉపయోగపడుతుంది?

సౌరశక్తి ఎందుకు ఉపయోగించుకోవాలి?

ఇలా శక్తిని ఉపయోగించి పనిచేసే వాటిని రాయండి.

మన దేశంలో సౌరశక్తిని ఎక్కువగా ఉపయోగించే రాష్ట్రం గుజరాత్. ఈ రాష్ట్రంలో పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో సౌరశక్తితో పనిచేసే విద్యుత్తు ఉపకరణాలను వినియోగిస్తున్నారు. రేడియో, టెలివిజన్, కంప్యూటర్ వంటి వాటిని సౌరశక్తితోనే వినియోగిస్తారు.

## 13.5 పవనశక్తి



పవనం అనగా గాలి. మరి దీనికి శక్తి ఉందా? ఉందని ఎలా చెప్పగలరు? మన నిత్య జీవితంలో గాలితో ఉత్పత్తయ్యే శక్తిని ఏవిధంగా ఉపయోగించుకొంటున్నారో తెలుసా? ఆలోచించండి. పక్క చిత్రం చూడండి. ఇది సైకిల్ చక్రం. దీనికి ఏముందో చూడండి. దాన్ని ఏమంటారో తెలుసా? అది డైనమో. సైకిలు నడుస్తున్నప్పుడు ముందు చక్రానికి అమర్చిన ఈ డైనమోవల్ల బల్బు వెలుగుతుంది. అనగా సైకిలు చక్రం వేగంగా తిరగడంవల్ల శక్తి ఉత్పత్తి అవుతుంది. ఇలాగే వేగంగా కదిలించే శక్తి, తిప్పగలిగే శక్తి గాలికి కూడా ఉంటుందని తెలుసా మీకు?

కింది చిత్రం చూడండి.



**ఆలోచించండి, చెప్పండి**

చిత్రంలో పెద్దపెద్ద ఫ్యాన్లు కనిపిస్తున్నాయి కదూ!

ఇవి వేటివల్ల తిరుగుతాయో తెలుసా? ఇవి ఎక్కడ ఉంటాయి?

వీటివల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి?

చిత్రంలో కనిపించే పెద్దపెద్ద ఫ్యాన్లు గాలి వీచినప్పుడు తిరుగుతాయి. గాలికుండే శక్తివల్ల ఇవి తిరిగినప్పుడు విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. బాగా గాలివీచే స్థలాలు అనగా కొండలపైన, సముద్రతీరాల్లో ఇలాంటి ఏర్పాట్లు ఉంటాయి. ఇలా గాలి మరల ద్వారా తయారయ్యే విద్యుత్‌ను 'పవన విద్యుత్' అంటారు. దీనిని లైట్లు, ఫ్యాన్లు, యంత్రాలు మొదలైన విద్యుత్ పరికరాలు పనిచేయడానికి ఉపయోగించుకోవచ్చు. కొన్ని ప్రాంతాలల్లో గాలి మరలను బావుల నుండి నీరు తోడడానికి ఉపయోగిస్తారు.

SCERT TELANGANA

## 13.6. Water Energy

**Think and say**

Does water have energy? How can you say?

How do we use water energy in our daily life? Give examples.

Similar to sunlight and wind, water also has energy. Water is used in producing electricity (hydro electricity). Electricity is generated in the hydro electric projects by the rotation of turbines due to the water falling on them. Observe the picture of the Nagarjuna Sagar project given below.







The Nagarjuna Sagar Project in the Nalgonda district in Telangana and Srisailam project in the Kurnool district in Andhra pradesh use stored water to generate electricity. Look at the second picture showing the generation of electricity using water. This is called hydro electricity. Water is sent through pipes called penstock to run the turbines. When these turbines rotate electricity is generated. This electricity is supplied from power houses through transformers. The power stations where electricity is generated from water are called 'Hydro-electric power stations'. Electricity is generated even with water vapour that is produced when water is heated with coal. This is called thermal electricity.

**Think and say**

- Where are the Hydro electric power stations located in our state?
- Is electricity in the power stations generated throughout the year?
- Which months is the generation of electricity more? Why?
- What are the differences between hydro-electricity and thermal electricity? Which electricity is used more?

SCERT, TELANGANA

## 13.6 నీటిశక్తి

**ఆలోచించండి, చెప్పండి**

నీటికి శక్తి ఉందా? ఎట్లు చెప్పగలవు?

నీటి శక్తిని మనం నిత్య జీవితంలో ఎలా ఉపయోగించుకుంటాం? ఉదాహరణలివ్వండి.

సూర్యకాంతికి, గాలికి శక్తి ఉన్నట్లే నీటికి కూడా చాలా శక్తి ఉంది. ముఖ్యంగా విద్యుత్తు తయారీకి (జలవిద్యుత్తు) నీటిని ఉపయోగిస్తారు. పెద్ద పెద్ద ప్రాజెక్టుల ద్వారా జల విద్యుత్తును తయారుచేస్తారు. నీటివేగాన్ని ఉపయోగించి టర్బైన్‌లను త్రిప్పడం ద్వారా విద్యుత్ తయారు అవుతుంది. కింది చిత్రంలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టును పరిశీలించండి.







తెలంగాణలోని నల్గొండ జిల్లాలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నీటిని ఉపయోగించి జలవిద్యుత్‌ను తయారుచేస్తున్నాయి. రెండో చిత్రాన్ని చూసారు కదా! నీటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తునే జలవిద్యుత్తు అంటారు. పెద్దపెద్ద రిజర్వాయర్లలోని నీటిని "పెన్‌స్టాక్" అనే గొట్టాల ద్వారా నీటిని పంపి టర్బైన్లను తిప్పుతారు. ఇలా టర్బైన్లు తిరిగినప్పుడు విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్తును ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా పవర్‌హౌస్ నుండి సరఫరా చేస్తారు. ఇలా నీటి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి అయ్యే కేంద్రాలను "జలవిద్యుత్తు కేంద్రాలు" అంటారు.

**ఆలోచించండి, చెప్పండి**

మన రాష్ట్రంలో జలవిద్యుత్తు కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి?

జలవిద్యుత్తు కేంద్రాల్లో సంవత్సరమంతా విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందా?

ఏయే మాసాల్లో జలవిద్యుత్తు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది? ఎందుకు?

బొగ్గుతో నీటిని వేడిచేసినప్పుడు వచ్చే నీటిఆవిరితో టర్బైన్లను తిప్పి కూడా విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. దీన్ని "థర్మల్ విద్యుత్తు" అంటారు. జలవిద్యుత్తు, థర్మల్ విద్యుత్తుల మధ్య తేడాలు ఏమిటి? దేన్ని ఎక్కువగా వినియోగించుకుంటే మంచిది?

SCERT TELANGANA

## 13.7. Energy Resources in future

Petrol and coal reserves are diminishing continuously, so we should learn to depend upon the energy resources that do not diminish even after repeated use. Effective methods to use solar energy, hydro energy, wind energy must be found out by experimenting. We should try and use them in future.

Observe the following table.

| S.No. | Non- renewable reserves | Renewable reserves |
|---|---|---|
| 1. | Petrol, diesel, kerosene, coal are the examples | Solar energy, wind energy, hydro energy are the examples |
| 2. | Expensive | Cheap |
| 3. | Pollutants | Non Pollutants |
| 4. | Will not be available for a long time | Available forever |
| 5. | Alternatives to these must be prepared | Instead of preparing other alternatives, it is best to use these in a proper way. |

**Think and answer**

Which resources should be used more from those given in the table above? Why?

Suggest some resources / energies in place of non Renewable resources.

## 13.8. Conservation of Energy Resources

Energy is needed for all activities. We should think of proper ways of utilising different energy resources in nature. We should try to conserve the energy resources and to reduce pollution. We should not waste fuels but save them for future. We should decrease the use of non-renewable resources and increase the use of renewable resources.

**Think and answer**

What shoud we do to save fuels?

What do you do to save electricity?

SCERT, TELANGANA

## 13.7 భవిష్యత్తులో శక్తి వనరులు

పెట్రోలు, బొగ్గు రోజు రోజుకు తరిగిపోతున్నాయి. కాబట్టి, భవిష్యత్తులో మనం వాడినా తరగని శక్తి వనరులపై ఆధారపడాలి. దానికోసం సౌరశక్తి, నీటిశక్తి, గాలిశక్తులను ఏవిధంగా ఉపయోగించుకోవాలో ప్రయోగాలతో మంచి పద్ధతులను కనుక్కోవాలి. మీరు భవిష్యత్తులో దానికై ప్రయత్నించాలి.

కింది పట్టికను పరిశీలించండి.

| క్ర.సం | తరిగిపోయే శక్తివనరులు | తరిగిపోని శక్తివనరులు |
|---|---|---|
| 1 | పెట్రోల్, డీజిల్, కిరోసిన్, బొగ్గులు తరిగిపోయే శక్తివనరులకు ఉదాహరణలు | సౌరశక్తి, గాలిశక్తి, నీటిశక్తి తరిగిపోని శక్తివనరులకు ఉదాహరణలు |
| 2 | వీటికి ఖర్చు ఎక్కువ | వీటికి ఖర్చు తక్కువ |
| 3 | ఇవి కాలుష్య కారకాలు | ఇవి కాలుష్యరహితాలు |
| 4 | ఇవి ఎక్కువ కాలం లభించవు | ఇవి ఎప్పటికీ లభిస్తాయి |
| 5 | వీటికి బదులుగా వేరే శక్తులను తయారు చేసుకోవడం అవసరం | ఇతర శక్తుల తయారీకన్నా వీటిని సక్రమ పద్ధతిలో అధికంగా వాడుకోవటం అవసరం |

**ఆలోచించండి, చెప్పండి**

పై పట్టికలో ఏవి ఎక్కువగా ఉపయోగిస్తే బావుంటుంది? ఎందుకు?

తరిగిపోయే శక్తులకు బదులుగా ఏవైనా వేరే శక్తులను మీరు సూచించండి.

## 13.8 శక్తుల సంరక్షణ

శక్తి అన్ని పనులకు అవసరం. ప్రకృతిలో లభించే వివిధ శక్తులను ఏవిధంగా ఉపయోగించాలో ఆలోచించాలి. శక్తుల సంరక్షణకు ప్రయత్నించాలి. కాలుష్యాన్ని తగ్గించాలి. ఇంధనాలను వృధా చేయకుండా భవిష్యత్ అవసరాల కోసం నిలువ చేసుకోవాలి. తరిగిపోయే ఇంధనాల వాడకం తగ్గించి, తరగని ఇంధనాలను ఉపయోగించడం కోసం ప్రయత్నాలు చేయాలి.

**ఆలోచించండి, చెప్పండి**

ఇంధనాలను పొదుపుగా వాడడానికి మనం ఏం చేయాలి?

విద్యుత్తును పొదుపుగా వాడడానికి మీరేం చేస్తారు?

SCERT, TELANGANA

**How to save fuels?**

- Walk short distances on foot. It saves fuel and it is good for health.
- Use bicycles instead of cars, motorcycles and scooters.
- Travel in public transport systems like buses and trains as far as possible. Do not use cars for one or two persons. This causes rush and pollution on roads.
- Avoid using electric lamps in the daytime. Open windows and doors to keep the house well lit and ventilated.
- Switch off all electrical appliances while going out of the house and at nights before sleeping. Do not keep the lights on in bathrooms and toilets when not required. Do not use geysers, electric cookers, microwave ovens, electric iron boxes, washing machines, grinders, etc except when required.
- Try natural methods for cooling. Use fans only when needed. There will not be any necessity of air conditioners, if you grow plants and trees around the house and in your surroundings.
- Do not burn coal or wood unnecessarily. Make compost of leaves and garbage. Do not pollute air by burning them.
- Do not waste water and keep on taking steps to conserve water.
- We get energy from food. Do not waste food. Do not over heat food because it requires more fuel and the nutritive values are also lost.

SCERT, TELANGANA

**Keywords**

| | | |
|---|---|---|
| energy | hydro energy | renewable energy |
| electricity | fuel | fuel energy |
| solar energy | hydro electricity | wind electricity |
| wind energy | non renewable energy | energy resources |

**ఇంధనాల పొదుపు ఎలా?**

- తక్కువ దూరాలకు నడిచే వెళ్ళాలి. దాని ద్వారా ఇంధన పొదుపుతోపాటు, ఆరోగ్యానికి కూడా మంచిది.
- కార్లు, మోటారు సైకిళ్లు, స్కూటర్లకు బదులుగా సైకిలును వాడాలి.
- సాధ్యమయినంతవరకు 'ప్రజా రవాణా వ్యవస్థ'కి సంబంధించిన ఆర్.టి.సి. బస్సులు, రైళ్లలోనే ప్రయాణించాలి. ఒకరిద్దరి కోసం కారును వాడి ఇంధనాన్ని ఖర్చు చేయకూడదు. దీనివల్ల రోడ్లపై రద్దీ మరియు కాలుష్యం ఏర్పడతాయి.
- పగటి వేళల్లో సూర్యరశ్మి వెలుతురులోనే పనులుచేసుకోవాలి. విద్యుత్తు లైట్లను వాడకూడదు. కిటికీలు, తలుపులు తెరచి ఉంచి వాటి ద్వారా గాలి, వెలుతురు వచ్చేటట్లు చూసుకోవాలి.
- ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు, రాత్రివేళల్లో నిద్రించేటప్పుడు కరెంటు స్విచ్చులను ఆపివేయాలి. స్నానాల గదుల్లో, మరుగుదొడ్లలో లైట్లను వేసి ఉంచరాదు. నీటినివేడిచేసే గీజర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు, మైక్రోవోవెన్లు, కరెంటు ఇస్త్రీపెట్టెలు, వాషింగ్‌మిషన్లు, గ్రైండర్లు వంటి విద్యుత్తుతో నడిచే గృహోపకరణాలను అత్యవసరమైతే తప్ప ఉపయోగించకూడదు.
- చల్లదనం కోసం సాధ్యమయినంత వరకు మనం ప్రకృతిలోని గాలిని ఉపయోగించుకోవాలి. అవసరమయినప్పుడే ఫ్యాన్లు వాడాలి. ఇంటి చుట్టూ మొక్కలు, చెట్లను పెంచితే ఏ.సి అవసరం ఉండదు.
- అనవసరంగా కట్టెలు, బొగ్గు మండించకూడదు. ఆకులు, చెత్త మొదలైన వాటిని కంపోస్టుగా తయారుచేయాలి. అంతేకాని కాలుష్యం కలిగేటట్లు తగలబెట్టకూడదు.
- నీటిని వృథా చేయకూడదు. పొదుపుగా వాడాలి.
- మనకు ఆహారం ద్వారా శక్తి లభిస్తుంది. ఆహారపదార్థాలను వృథా చేయకూడదు. ఆహార పదార్థాలను ఎక్కువగా ఉడికించకూడదు. ఎందుకనగా ఎక్కువగా ఉడికించడానికి ఎక్కువ ఇంధనం ఖర్చవుతుంది. అట్లే పోషకపదార్థాలు కూడా నశిస్తాయి.

**కీలక పదాలు**

| | | |
|---|---|---|
| శక్తి | నీటి శక్తి | తరిగిపోని శక్తి |
| కరెంట్ (విద్యుత్తు) | ఇంధనం | ఇంధన శక్తి |
| సౌరశక్తి | జలవిద్యుత్తు | పవన విద్యుత్తు |
| గాలిశక్తి | తరిగిపోయేశక్తి | శక్తి వనరులు |

SCERT, TELANGANA

## What have we learnt?

M6V2S1

### 1. Conceptual Understanding

a) What is fuel? Give examples.

b) Give examples of the appliances that work using solar energy.

c) What are renewable and non-renewable resources of energy? Give examples.

d) What do you do to save electricity?

e) What are energy resources? Why should we conserve energy resources?

### 2. Questioning and Hypotheses

a) Ask your parents how they save electricity.

b) Power cuts are more now a days. Meet the electricity officer of your area. Ask him about the reasons for powercut.

### 3. Experiments - Field Observations

How many units of electricity are spent in a month? Observe and write the number of units of electricity are consumed in your house. How much money is paid in a month towards electricity bill? Observe.

### 4. Information skills, Projects

a) Visit four of your friends' houses. Find out, how much money is paid in a month towards electricity bill. How many units are consumed? What are the reasons? Collect the details and write down in the table.

| Name of the friend | Units of Electricity consumed | Bill Amount | Reasons |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SCERT, TELANGANA

## మనం ఏం నేర్చుకున్నాం?

**1. విషయావగాహన:**

అ) ఇంధనం అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి.

ఆ) సౌరశక్తితో పనిచేసే పరికరాలకు కొన్ని ఉదాహరణలివ్వండి.

B1C2Q9

ఇ) తరిగిపోయే, తరిగిపోని శక్తులు అనగా ఏమిటి? వాటికి ఉదాహరణలివ్వండి.

ఈ) విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలంటే నీవు ఏమేమి చేస్తావు?

ఉ) శక్తి వనరులు అని వేటిని అంటారు? శక్తి వనరులను మనం ఎందుకు కాపాడుకోవాలి?

**2. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం**

అ) మీ తల్లిదండ్రులను విద్యుత్తును ఏ విధంగా పొదుపుచేస్తారో ప్రశ్నించండి.

ఆ) ఈ మధ్యకాలంలో విద్యుత్తు కోతలు ఎక్కువగా ఉంటున్నాయి కదా! మీ ప్రాంతంలోని విద్యుత్తు అధికారిని కలవండి. ఇలా విద్యుత్తు కోతలకు కారణాలు ఏమైఉంటాయో ప్రశ్నించండి.

**3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు**

మీ ఇంట్లో ఒక రోజు ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందో పరిశీలించండి. రాయండి. అట్లే మీ ఇంట్లో ఒక మాసానికి విద్యుత్తు బిల్లు కట్టడానికి ఎంత డబ్బు చెల్లిస్తున్నారు? ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతున్నది? పరిశీలించండి.

**4. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు**

అ) నలుగురు మిత్రుల ఇళ్ళకు వెళ్ళండి. ఒక మాసంలో ఎంత డబ్బును విద్యుత్తు బిల్లుకు చెల్లిస్తున్నారు? ఎన్ని యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తున్నారు? అందుకు కారణాలేమై ఉంటాయో వివరాలు సేకరించి పట్టికలో రాయండి.

| మిత్రుడి పేరు | ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుంది | చెల్లించిన విద్యుత్తు బిల్లు | కారణాలు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SCERT, TELANGANA

b) Make a table of the appliances in your house that work with different energy resources.

## 5. Communication through Mapping Skills, Drawing Pictures and Making Models

a) Draw a picture showing the production of hydro electricity and explain the process.

b) Draw wind mills that generate wind electricity.

c) Draw the picture of any one electric appliance used in your house. Write about it.

## 6. Appreciation, Values and Creating Awareness towards Bio-diversity

a) Wood is also a fuel used mostly for the purposes of cooking. What else can be used as an alternative? In case you must use wood what would you do?

b) Which is the best among wind energy, hydro energy, fuel energy and solar energy? Why? Which among the above should be saved? What can we do?

c) Display slogans to create awareness about saving water and eletricity.

### I can do these

| | | |
|---|---|---|
| 1. | I can explain the steps to save fuel. | Yes / No |
| 2. | I can ask questions about power cuts and saving electricity. | Yes / No |
| 3. | I can observe the expenditure on electricity in my house. | Yes / No |
| 4. | I can prepare a table with the reasons for over consumption of electricity. | Yes / No |
| 5. | I can explain the generation of hydro electricity with the help of a diagram. | Yes / No |
| 6. | I can talk about saving fuels and saving electricity. | Yes / No |



SCERT, TELANGANA

ఆ) మీ గ్రామంలో లేదా మీ ఇంట్లో ఏయే శక్తులతో పనిచేసే ఉపకరణాలు ఉన్నాయో వాటి పట్టిక తయారుచేయండి.

**5. పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావ ప్రసారం**

అ) జల విద్యుత్తు ఉత్పత్తి అయ్యే విధానాన్ని పటం గీసి వివరించండి.

ఆ) పవన విద్యుత్తుకు సంబంధించిన ఫ్యాన్ల చిత్రం గీయండి.

ఇ) మీ ఇంట్లోని ఏదైనా ఒక విద్యుత్తుతో పనిచేసే గృహోపకరణం బొమ్మ గీయండి. దాని గురించి రాయండి.

**6. ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహకల్గి ఉండడం**

అ) ఇంధనాల్లో కలప కూడా ఒకటి. వంట చెరుకు కోసం చాలా ఎక్కువగా కలపను వినియోగిస్తున్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా దేన్ని వాడవచ్చు? ఒకవేళ కలపనే వాడవలసి వస్తే ఇందుకోసం మీరేంచేస్తారు?

ఆ) గాలిశక్తి, నీటిశక్తి, ఇంధనశక్తి, సౌరశక్తి వీటిలో ఏది ఉత్తమమైనది. ఎందుకు? వేటిని మనం పొదుపుగా వాడాలి? ఇందుకోసం ఏం చేయాలి?

ఇ) నీరు, విద్యుత్తును పొదుపుగా వాడమని అందరికీ తెలియజేయడానికి నినాదాలు రాసి ప్రదర్శించండి.

## నేను ఇవి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | ఇంధనాలను పొదుపు చేయటానికి చేపట్టాల్సిన చర్యలను వివరించగలను. | అవును / కాదు |
| 2. | విద్యుత్తు పొదుపు గురించి, విద్యుత్తు కోతల గురించి ప్రశ్నలడగగలను. | అవును / కాదు |
| 3. | మా ఇంట్లో విద్యుత్తు వినియోగానికి అయ్యే ఖర్చును పరిశీలించగలను. | అవును / కాదు |
| 4. | విద్యుత్తు ఎక్కువ వినియోగానికి కారణాలను తెలుసుకొని పట్టిక తయారుచేయగలను. | అవును / కాదు |
| 5. | జలవిద్యుత్తు ఉత్పత్తి విధానాన్ని పటం గీసి వివరించగలను. | అవును / కాదు |
| 6. | ఇంధనాల పొదుపు గురించి తెలియజేయగలను. | అవును / కాదు |



SCERT, TELANGANA

# 14 OUR COUNTRY - WORLD

## 14.1. India

"Visala Bharatha desam manadi
Himalayalaku Nilayamidi
Elanti Desamlo Prajalantha
Visala Hrudayamto melagali
Mathaalu Verainagani,
Bhashalu Verainagani,
Bharatiyulam Andaram
Bharatadesam Sundaram"

J8C9D9




Children! Have you heard the above song? What does the song tell you about? Yes, this tells us about our country, that is, India. We all are Indians. You have read about our state in the 4th class. You know the details of our state's map, districts, mandals and their borders etc., Now, let us know more about our country!

# 14  మనదేశం - ప్రపంచం

## 14.1 భారతదేశం

K9X2N3

"విశాల భారతదేశం మనది
హిమాలయాలకు నిలయమిది
ఇలాంటి దేశంలో ప్రజలంతా
విశాల హృదయంతో మెలగాలి
మతాలు వేరైనా గాని, భాషలు వేరైనా గాని
భారతీయులం అందరం
భారతదేశం సుందరం"




పిల్లలూ! ఈ పాట విన్నారా మీరు? ఈ పాట దేని గురించి ఉన్నది? ఈ పాట మన దేశం గురించి అనగా భారతదేశం గురించి ఉంది కదూ! మన దేశం భారతదేశం. మనమంతా భారతీయులం. నాలుగో తరగతిలో మీరు మన రాష్ట్రం గురించి తెలుసుకున్నారు. మన రాష్ట్ర పటం, మన రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, వాటి సరిహద్దులు మొదలగువాటి వివరాలు తెలుసుకున్నారు కదా! ఇప్పుడు మనం మన దేశం గురించి తెలుసుకుందామా!

SCERT, TELANGANA

## Group Work



Look at the map of India given on the previous page.
Locate our state. Colour it in green.
Colour the neighbouring states in blue.
Which states are adjacent to the Bay of Bengal?
Which states are adjacent to the Arabian Sea?
What are the boundaries (frontiers) of India?
How many states are there in India?

There are 29 states and 7 union territories in India. New Delhi is the capital of India. India is the 7th largest place in the world on the basis of area occupied. There are Vindhya and Satpura mountains in the central part of India. The land to the north of Vindhya mountains is called north India and the land to the south is called south India.

**Do you know?**

Russia, Canada, China, United States of America, Brazil, Australia are Larger in area when compared to India.

India is one of the oldest countries in the world. Our country has the historical heritage of thousands of years. Our country is treasure of knowledge by virtue of the Vedas, the Upanishads, the Puranas and the Ithihasas. The religions Buddhism, Jainism that preach -peace were founded here. Aryabhatta, Varahamihira, Charaka, Susrutha, Pathanjali etc., were the greatest scholars who created voluminous knowledge in the fields of mathematics, medicine, astronomy and yoga. India has different religions, languages (22 languages are recognised by our constitution) landforms, culture and traditions. It is because of this unity in diversity, the Indian 'sub continent' is a role model for the entire world.

## 14.2. India and its regions

**There are six regions in India. They are:**

| | | |
|---|---|---|
| 1) | Eastern India | Bihar, Jharkhand, Odissa and West Bengal |
| 2) | Western India | Gujarat, Goa, Maharashtra and Rajasthan |
| 3) | Northern India | Jammu & Kashmir, Himachal Pradesh, Uttaranchal, Uttar Pradesh, Punjab, Haryana and New Delhi (India's Capital and a Union Territory) |
| 4) | Southern India | Telangana, Andhra Pradesh, Tamil Nadu, Karnataka and Kerala. |
| 5) | The North-Eastern States | Arunachal Pradesh, Assom, Meghalaya, Tripura, Mizoram, Manipur, Nagaland and Sikkim. |
| 6) | Central India | Madhya Pradesh and Chattisgarh. |

SCERT TELANGANA

**జట్టు పని**



ముందు పేజీలోని భారతదేశం పటం చూడండి. మన రాష్ట్రాన్ని గుర్తించండి. దానికి ఆకుపచ్చ రంగు వేయండి.
మన రాష్ట్రాన్ని ఆనుకొని ఉన్న రాష్ట్రాలు ఏవి? వాటికి నీలం రంగు వేయండి.
బంగాళాఖాతానికి ఆనుకొని ఏఏ రాష్ట్రాలున్నాయి?
అరేబియా సముద్రాన్ని ఆనుకొని ఉన్న రాష్ట్రాలు ఏవి?
భారతదేశం ఎల్లలు (సరిహద్దులు) రాయండి.
భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలు ఉన్నాయి?

భారతదేశంలో 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. భారతదేశ రాజధాని న్యూఢిల్లీ. భారతదేశం వైశాల్యపరంగా ప్రపంచంలో ఏడవ స్థానంలో ఉంది. భారతదేశం మధ్యగా వింధ్య, సాత్పుర పర్వతాలు ఉన్నాయి. వింధ్యపర్వతాలకు ఉత్తరంగా ఉన్న భూభాగాన్ని ఉత్తర భారతదేశమని, దక్షిణంగా ఉన్న భూభాగాన్ని దక్షిణ భారతదేశమని పిలుస్తారు.

**మీకు తెలుసా ?**

రష్యా, కెనడా, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రెజిల్, ఆస్ట్రేలియా దేశాలు మన దేశం కంటే వైశాల్యంలో పెద్దవి.

ప్రపంచంలో అత్యంత ప్రాచీన దేశాలలో భారతదేశం ఒకటి. మన దేశానికి ఎన్నో వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అపారమైన జ్ఞాన సంపదకు నిలయమైన వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలకు పుట్టినిల్లు మనదేశం. శాంతిని బోధించే బౌద్ధ, జైన మతాలు మనదేశంలోనే రూపుదిద్దుకున్నాయి. ఆర్యభట్ట, వరాహమిహిరుడు, చరకుడు, సుశ్రుతుడు, పతంజలి మొదలైన ఎందరో శాస్త్రవేత్తలు (ఋషులు) గణిత, ఖగోళ, యోగ, వైద్య విజ్ఞాన శాస్త్రాలలో ప్రపంచానికి అద్భుతమైన జ్ఞానాన్ని అందించిన ఘన కీర్తి మనది. అనేక రాష్ట్రాలు, అనేక భాషలు (రాజ్యాంగం గుర్తించిన భాషలు 22), వివిధ భూస్వరూపాలు, భిన్న సంస్కృతీ సంప్రదాయాల సమ్మేళనంతో భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపుతూ "ఉపఖండం"గా ఖ్యాతి నొంది, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా విరాజిల్లుతోంది.

## 14.2 భారతదేశం – నైసర్గిక మండలాలు

**మనదేశంలో భౌగోళికంగా ఆరు మండలాలు ఉన్నాయి. అవి:**

| | | |
|---|---|---|
| 1) | తూర్పు భారతదేశం | బీహార్, జార్ఖండ్, ఒడిశా మరియు పశ్చిమబెంగాల్ |
| 2) | పశ్చిమ భారతదేశం | గుజరాత్, గోవా, మహారాష్ట్ర మరియు రాజస్థాన్ |
| 3) | ఉత్తర భారతదేశం | జమ్ము & కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్, ఉత్తరప్రదేశ్ పంజాబ్, హర్యానా మరియు న్యూఢిల్లీ (దేశరాజధాని హోదా కల్గిన కేంద్రపాలిత ప్రాంతం) |
| 4) | దక్షిణ భారతదేశం | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక మరియు కేరళ |
| 5) | ఈశాన్య రాష్ట్రాలు | అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరం, మణిపూర్, నాగాలాండ్ మరియు సిక్కిం |
| 6) | మధ్య భారతదేశం | మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్. |

SCERT TELANGANA

## Do This



You know the six regions of India. Colour the regions in the map of India as given below.

Eastern India - Blue; Western India - Yellow;

Northern India - Pink; Southern India - Green;

North-Eastern States - Red; Central India - Purple.

Mark the boundaries of India on all four sides




SCERT, TELANGANA

**ఇలా చేయండి**



మన దేశంలోని ఆరు భౌగోళిక మండలాల గురించి తెలుసుకున్నారు కదా! ఒక్కొక్క భౌగోళిక మండలాన్ని కింది విధంగా రంగులతో భారతదేశ పటంలో నింపండి.

తూర్పు భారతదేశం – నీలం; పశ్చిమ భారతదేశం – పసుపు;

ఉత్తర భారతదేశం – గులాబి; దక్షిణ భారతదేశం – ఆకుపచ్చ

ఈశాన్య రాష్ట్రాలు – ఎరుపు; మధ్య భారతదేశం – వంకాయరంగు

మన దేశానికి నాలుగు వైపులా ఏమేమి ఉన్నాయి? గుర్తించండి.




SCERT, TELANGANA

## 14.3. Continents and Oceans

There are many countries in the world. The surface of earth is made up of extended land and water. For our convenience, we have divided the whole world into continents and oceans. Look at the world map given below:




World Map

SCERT, TELANGANA

## 14.3 ఖండాలు-మహాసముద్రాలు

భారతదేశం మాదిరే ప్రపంచంలో అనేక దేశాలున్నాయి. ఈ ప్రపంచం భూమిమీద విస్తరించి ఉంది. ఇన్ని దేశాలు ఉన్న విశాల భూభాగాన్ని మన సౌలభ్యం కోసం ఖండాలు, మహాసముద్రాలుగా విభజించుకున్నాం. కింది ప్రపంచపటాన్ని చూడండి.




ప్రపంచ పటం

SCERT TELANGANA

**Think and answer**

**Observe the 'world' map in your school ?**

Look at the map and name the continents.

Name a few countries in Asia.

Which country is located on the western side of India?

Which latitude passes through India?

Name a few countries in the continent of Europe.

Name the ocean adjacent to India. Name the countries and continents adjacent to the Pacific ocean.

Write the names of some of the eastern and the western countries by observing the world map.

Observe the world map and write down the names of the oceans.

Name the countries through which the equator passes.

Mark Australia on the world map. Identify its direction with respect to India.

Which countries do we have to cross if we have to reach Brazil from India?

The whole world is divided into seven continents. They are: Asia, Europe, Africa, North America, South America, Australia and Antarctica. Asia is the largest of all continents and Australia is the smallest.

All the continents have mountains. There are plateaus and plains at some places. Some mountains are very high (Eg: Himalayas of India, Andes mountains of South America) the others are less in height (Eg: Alps mountains of Europe). Usually, the upper part of the mountains is very cool and with steep slopes. That is why the population there is very less. Plateaus are shorter than mountains, they are almost flat surfaces and sloping edges. The population in plateaus is more than that of the mountain regions. The Plains are flat. Population is more in plains. The Himalayas are to the north of India. They are covered with snow. The Mount Everest is the highest peak in the world is in the Himalayas. The Ganges which is originated in the Himalayas flows |through India and Nepal.

SCERT, TELANGANA

### ఆలోచించండి, చెప్పండి

మీ పాఠశాలలో ఉండే ప్రపంచ పటాన్ని పరిశీలించండి.

పటాన్ని చూసి ఖండాల పేర్లు చెప్పండి.

ఆసియా ఖండంలో ఏయే దేశాలు ఉన్నాయి?

భారతదేశానికి పశ్చిమంగా ఉన్న దేశం ఏది?

భారతదేశం గుండా పోయే రేఖ ఏది?

ఐరోపా ఖండంలో ఉన్న కొన్ని దేశాల పేర్లు చెప్పండి.

భారతదేశం పక్కన ఉన్న మహాసముద్రం ఏది? పసిఫిక్ మహాసముద్రం ఏయే దేశాలకు, ఖండాలకు ఆనుకొని ఉన్నది?

ప్రపంచ పటం చూసి వేటిని తూర్పు దేశాలు, వేటిని పశ్చిమ దేశాలు అనవచ్చో చెప్పండి ?

పటాన్ని చూసి మహాసముద్రాల పేర్లు చెప్పండి.

భూమధ్యరేఖ ఏయే ఖండాల గుండా వెళుతుంది?

ఆస్ట్రేలియా ఖండం గుర్తించండి. అది భారతదేశానికి ఎటువైపు ఉన్నది?

మన దేశం నుండి బ్రెజిల్ దేశానికి వెళ్ళాలంటే ఏ దేశాల మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది?

ఈ విశాల ప్రపంచ భూభాగాన్ని ఏడు ఖండాలుగా విభజించారు. అవి: ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా మరియు అంటార్కిటికా. ఖండాలలో అతి పెద్ద ఖండం ఆసియా. అతి చిన్న ఖండం ఆస్ట్రేలియా.

అన్ని ఖండాలలోను అక్కడక్కడ పర్వతాలున్నాయి. కొన్ని చోట్ల పీఠభూములు, మైదానాలు ఉన్నాయి. కొన్ని పర్వతాలు చాలా ఎత్తైనవిగాను (ఉదా: భారతదేశంలోని హిమాలయాలు, దక్షిణ అమెరికాలోని ఆండీస్ పర్వతాలు) మరికొన్ని ఎత్తు తక్కువగాను (ఉదా: ఐరోపాలోని ఆల్ప్స్ పర్వతాలు) ఉన్నాయి. సాధారణంగా పర్వత ప్రాంతాలు చాల చల్లగా ఉండి, వాలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల జనాభా తక్కువగా ఉంటుంది. పీఠభూములు పర్వతాల కన్న ఎత్తు తక్కువగాను, పైన ఇంచుమించు చదునుగాను, అంచులు ఎక్కువ ఏటవాలుగా ఉంటాయి. పర్వత ప్రాంతాల కన్నా పీఠభూమి ప్రాంతాలలో జనాభా ఎక్కువ. మైదాన ప్రాంతాలు చదునుగా ఉంటాయి. ఇక్కడ జనాభా ఎక్కువగా ఉంటుంది. భారతదేశానికి ఉత్తరాన హిమాలయపర్వతాలు ఉన్నాయి. అవి మంచుతో కప్పి ఉంటాయి. ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం హిమలయాలలోనే ఉంది. హిమాలయాలలో పుట్టిన గంగానది ఇండియా, నేపాల్ దేశాలలో ప్రవహిస్తుంది.

SCERT, TELANGANA

**Group Work**



Why is ice formed on the Himalayas?

Point out India, Sri Lanka, England, Brazil, Canada, Russia and Australia on an out line map of the world. Colour them.

## 14.4. Water region

Large, salty water regions on the earth are called oceans and the smaller ones are called seas. These are in different shapes and sizes. Ocean surround all the continents and are connected to one another. There are five oceans. They are Pacific Ocean, Atlantic Ocean, Indian Ocean, Arctic Ocean and the Antartic Ocean. Pacific is the largest and Arctic is the smallest Ocean. The lands surrounded by water on all four sides are called Islands. Eg: Green Land, Great Britain. The land surrounded by water on three sides and land on one side is called a peninsula. Example: India.




**Group Work**



What are the advantages of seas?

Locate the oceans on the map of the world. Colour them in blue.

Which seas lie adjacent to India?

Is India an island or a peninsula? Why?

**Do you know?**

As we go upwards from the sea level, for an ascent of every 1000 mtrs. temperature reduces by $6^0$ centigrade.

SCERT, TELANGANA

**జట్టు పని**



హిమాలయాలలో మంచు ఎందుకు ఏర్పడుతుంది?

ప్రపంచపటంలో (ఔట్‌లైన్ మ్యాప్) భారతదేశం, శ్రీలంక, ఇంగ్లాండు, బ్రెజిల్, కెనడా, రష్యా, ఆస్ట్రేలియా దేశాలను గుర్తించండి. వాటికి రంగులు వేయండి.

## 14.4 జలభాగం

భూమిపై విశాలమైన ఉప్పునీటి భాగములను మహాసముద్రాలని, చిన్నవాటిని సముద్రాలని అంటారు. ఇవి వివిధ ఆకృతులలోను, పరిమాణాలలోను ఉన్నాయి. అన్ని ఖండాల చుట్టూ మహాసముద్రాలు ఒకదానికొకటి కలపబడి ఉన్నాయి. మహాసముద్రాలు ఐదు. అవి పసిఫిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, ఆర్కిటిక్ మహాసముద్రం మరియు అంటార్కిటికా మహాసముద్రం. మహాసముద్రాలలో పెద్దది పసిఫిక్, చిన్నది ఆర్కిటిక్ మహాసముద్రం. అన్నివైపులా నీటితో ఆవరించబడి ఉన్న చిన్న భూభాగాలను 'ద్వీపాలు' అంటారు. ఉదాహరణకు గ్రీన్‌లాండ్, గ్రేట్‌బ్రిటన్‌లు. మూడువైపులా నీరుండి, ఒక వైపు భూభాగాలతో కలిసి ఉన్న దానిని 'ద్వీపకల్పం' అంటారు. ఉదాహరణ భారతదేశం




**జట్టు పని**



సముద్రాలవల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి?

ప్రపంచ పటంలో సముద్రాలను గుర్తించండి. వాటికి నీలి రంగును నింపండి.

భారతదేశాన్ని ఆనుకొని ఉన్న సముద్రాలు ఏవి?

భారతదేశం ద్వీపమా? ద్వీపకల్పమా? ఎందుకు?

**మీకు తెలుసా ?**

సముద్ర మట్టం నుండి 1000 మీటర్ల ఎత్తుకు పోయేకొలది $6^0$ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత తగ్గుతుంది.

SCERT, TELANGANA

Water on the earth occupies more area than land. Nearly, 75% of the surface of the Earth is covered with water.




The water in the oceans evaporates due to the heat of the sun. This water vapour goes up and forms clouds. When the temperature decreases, the clouds become cool and fall as rains. This continuous process is called the 'water cycle'. In this process, water becomes water vapour and the water vapour changes back into water.

**Do you know?**

The bottom of the oceans sinks at some places. Due to this, deep pits are formed. These pits are the deepest parts in the oceans. Some of these are as deep as 10,000 mtrs. Some pits are so deep that the Himalayas also will submerge in them. High mountains are also present in the oceans. The mountain ranges are extended in the waters of the Pacific, Indian and Atlantic oceans. The total length of these mountain ranges is about 65,000 kms, and they form the longest mountain ranges on the earth. The crests of some of these mountains extend above the water level of the seas and form Islands.



Ocean water is a mixture of various salts. Sodium chloride (common salt) is a major component of the ocean waters. The ocean water contains 96 percent water and 4 percent salts and other insoluble solids. Ocean water is denser than pure water.

**Keywords**

| | | |
|---|---|---|
| nation, world | north India | central India |
| location | south India | west India |
| continents | east India | water regions |
| oceans | north - east India | land regions |

SCERT, TELANGANA

భూమిపై భూభాగం కన్నా జల భాగమే ఎక్కువ. సుమారు 75% భూ ఉపరితలం జలంతో కప్పబడి ఉంది.

సూర్యకిరణాలలోని వేడివల్ల సముద్రపునీరు ఆవిరవుతుంది. ఈ ఆవిరైన నీరే ఉష్ణోగ్రత తగ్గడం వల్ల చల్లబడి మేఘాలుగా మారుతాయి. మేఘాలు మరింత చల్లబడి వర్షం కురుస్తుంది. ఇలా నిరంతరంగా జరిగే ప్రక్రియను 'నీటిచక్రం' అంటారు. ఈ ప్రక్రియలో నీరు నీటి ఆవిరిగా మరల నీరుగా మారుతూ ఉంటుంది.




**మీకు తెలుసా ?**



మహాసముద్రాలలో కొన్ని ప్రదేశాలలో లోతైన గుంతలు ఏర్పడతాయి. వీటిలో కొన్ని ప్రాంతాలు 10,000 మీటర్ల కన్న లోతైనవిగా... హిమాలయ పర్వతాలు కూడా ఈ సముద్రాలలో మునిగిపోయేంత గుంతలు ఉంటాయి. మహాసముద్రాల లోపల ఎత్తైన పర్వతశ్రేణులు కూడా ఉన్నాయి. ఈ పర్వతాలశాఖలు అట్లాంటిక్, పసిఫిక్ మరియు హిందూమహాసముద్రాలలో వ్యాపించి ఉన్నాయి. వీటి మొత్తం పొడవు 65,000 కి.మీ. ఇవి భూమిపైన అత్యంత పొడవైన పర్వతశ్రేణులు. కొన్ని పర్వత శిఖరాలు సముద్రం ఉపరితలంపైకి వ్యాపించి ఉండి దీవులుగా ఏర్పడ్డాయి.

మహాసముద్రాల జలం అనేక లవణాల మిశ్రమం. సముద్రజలాలలో అత్యధికంగా సోడియం క్లోరైడు (సాధారణ ఉప్పు) ఉంటుంది. సముద్రపు జలంలో సుమారు 96 శాతం నీరు ఉంటే మిగిలిన 4 శాతంలో లవణాలు, ఇతర కరగని ఘనపదార్థాలు ఉంటాయి. నదులలోని నీటికన్నా సముద్రపునీరు ఎక్కువ సాంద్రతను కలిగి ఉంటుంది.

**కీలక పదాలు**

| | | |
|---|---|---|
| దేశం, ప్రపంచం | ఉత్తర భారతదేశం | మధ్య భారతదేశం |
| నైసర్గిక స్వరూపం | దక్షిణ భారతదేశం | పశ్చిమ భారతదేశం |
| ఖండాలు | తూర్పు భారతదేశం | జలభాగం |
| సముద్రాలు | ఈశాన్య భారతదేశం | భూభాగం |

SCERT, TELANGANA

## What have we learnt?

P6M6Q9

### 1. Conceptual Understanding

a) What are the boundaries of India?

b) Write the names of all the continents and the oceans.

c) Differentiate between an island and a peninsula. Give examples.

d) Which continents are present adjoining the Atlantic Ocean?

e) Name all the south Indian states.

### 2. Questioning and Hypotheses

Look at the world map or India map and frame 5 questions to understand them.

### 3. Experiments - Field Observations

Observe and write a note about the different cultures and traditions followed by the people in your village/city.

### 4. Information Skills, Projects

Different languages are spoken by the people in different states of our country. Collect information on the languages spoken in different states.

### 5. Communication through Mapping Skills, Drawing Pictures and Making Models

a) Draw a suitable diagram and explain the water cycle.

b) Point out all the southern states on a map of India and mark the borders of our state.

### 6. Appreciation, Values and Creating Awareness towards Bio-diversity

a) What can you do to live in harmony with all?

b) What are the occasions on which we use maps (state/country)?

## I can do these

| | | |
|---|---|---|
| 1. | I can explain about our country. | Yes / No |
| 2. | I can collect and tabulate information about the states and their languages. | Yes / No |
| 3. | I can draw and explain the water cycle. | Yes / No |
| 4. | I can point out different states on a map of India. | Yes / No |

SCERT TELANGANA

## మనం ఏం నేర్చుకున్నాం?

J5K6I2

**1. విషయావగాహన:**

అ) భారతదేశ ఎల్లలు ఏవి?

ఆ) ఖండాలు, మహాసముద్రాల పేర్లు రాయండి.

ఇ) ద్వీపం, ద్వీపకల్పానికి గల తేడాలేమిటి? ఉదాహరణలివ్వండి.

ఈ) అట్లాంటిక్ మహాసముద్రం ఏయేఖండాలను ఆనుకొని ఉన్నది?

ఉ) దక్షిణభారతదేశంలోని రాష్ట్రాలను రాయండి.

**2. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం**

ప్రపంచ పటం లేదా భారతదేశ పటం అర్థం చేసుకోవడానికి ఐదు ప్రశ్నలు తయారుచేయండి.

**3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు**

మీ గ్రామంలో ఉన్న భిన్న సంస్కృతి సాంప్రదాయాలను పరిశీలించి రాయండి.

**4. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు**

మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో వివిధ భాషలు మాట్లాడేవారున్నారు. ఏయే రాష్ట్రాల్లో ఏయే భాషలుమాట్లాడతారో వివరాలు సేకరించండి.

**5. పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావ ప్రసారం**

అ) నీటి చక్రం పటం గీసి వివరించండి.

ఆ) భారతదేశ పటంలో దక్షిణాది రాష్ట్రాలను గుర్తించండి. మన రాష్ట్రం ఎల్లలను గుర్తించండి.

**6. ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహకల్గి ఉండడం**

అ) అందరం కలిసిమెలిసి ఉండడానికి మీరేం చేస్తారు?

ఆ) మీరు పటాలను (రాష్ట్ర / దేశ) ఏయే సందర్భాలలో ఉపయోగిస్తారు?

## నేను ఇవి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | మన దేశం గురించి వివరించగలను. | అవును / కాదు |
| 3. | రాష్ట్రాలు, మాట్లాడే భాషల వివరాలను సేకరించి పట్టిక తయారుచేయగలను. | అవును / కాదు |
| 4. | నీటిచక్రం పటం గీసి వివరించగలను. | అవును / కాదు |
| 5. | భారతదేశ పటంలో వివిధ రాష్ట్రాలు గుర్తించగలను. | అవును / కాదు |

SCERT TELANGANA

# 15  OUR CONSTITUTION 

## 15.1. Our Constitution



We have Sarpanch at village level, Mandal Parishad Chairman at mandal, Zilla Parishad Chairman at district, Chief Minister at state and Prime Minister at national level. They serve to meet the needs and necessities of the people. All these people discharge their duties following some rules and regulations. These rules and regulations are written in a book called the 'Indian Constitution'. The citizens of India should follow the rules written in the constitution. Our constitution was written after we got independence from British colonial rule. It was developed under the chairmanship of Dr. Rajendra Prasad. He was the first President of independent India.

N589H3

**Think and answer**

What is independence? When did our country get independence? How was our country before independence? How were the people?



When we achieved independence in the year 1947, our leaders decided to write down all the rules and regulations to govern the country, and rights and duties to be given to the citizens, in the form of a book. They conducted many meetings with intellectuals and discussed all the issues in detail. A Drafting Committee was formed and Dr.Bheem Rao Baba Saheb Ambedkar was appointed as its Chairman. The members of the committee examined the constitutions of the various countries of the world and framed a constitution for us. It came into force on 26th January, 1950. Our country is being ruled according to the Indian constitution and from that day onwards 26th January is celebrated as Republic Day every year.

The rules as well as, citizen's rights and duties have been written down in the constitution. We have a provision for changing the rules of our constitution. When people accept the demand for changes then the constitution can be amended. Ours is the biggest written constitution in the world. Some countries like Britain have no written constitution at all.

**Think and say**

What is the greatness of the Indian constitution?

What did Dr.Ambedkar give to the country?

**Do you know?**

While Dr.Ambedkar was the Chairman of the Drafting Committee, other intellectuals such as Gopala Swamy Ayyengar, Alladi Krishna Swamy Ayyar, K.M.Munshi, Syed Mohammed Sadullah, N.Madhava Rao, P.T.Krishnama Charyulu etc., were some of the members. It took 2 years 11 months and 18 days to write the constitution.

SCERT, TELANGANA



# 15 మన రాజ్యాంగం



## 15.1 మన రాజ్యాంగం



ప్రజల అవసరాలు గుర్తించి వారికి సేవలు అందించడానికి గ్రామానికి సర్పంచ్, మండలానికి మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లాకు జిల్లా పరిషత్ అధ్యక్షులు, రాష్ట్రానికి ముఖ్యమంత్రి, దేశానికి ప్రధానమంత్రి మొదలగువారందరూ ఉంటారు. వీరందరూ ఆయా స్థాయిల్లో ఎలా పరిపాలన చేయాలో తెలియచేయడానికి అనేక నియమ నిబంధనలతో కూడిన అతి పెద్ద గ్రంథం ఉంది. దానినే "భారత రాజ్యాంగం" అంటారు. మన దేశంలోని ప్రజలందరూ భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలి. బ్రిటిష్ వలస పాలన నుండి మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డా॥ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతలో భారత రాజ్యాంగం రూపొందించబడింది. ఆయన మన దేశానికి మొదటి రాష్ట్రపతి.

**ఆలోచించండి, చెప్పండి**

స్వాతంత్ర్యం అంటే ఏమిటి? మన దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది? స్వాతంత్ర్యం రాకముందు మన దేశం ఎలా ఉండేది? ప్రజలు ఎలా ఉండేవారు?



1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, మనం ఎలాంటి జీవనం గడపాలి? మన పౌరులకు ఎలాంటి హక్కులు, బాధ్యతలు ఉండాలి? మనలను మనం ఎలా పరిపాలించుకోవాలి? వీటికి సంబంధించిన అన్ని విషయాలను ఒక పుస్తకం రూపంలో రాసుకోవాలని భావించారు. ఇందుకోసం ఎన్నోసార్లు సమావేశమై, సుదీర్ఘంగా చర్చించారు. కొంతమంది మేధావులతో రాజ్యాంగ రచనా కమిటీని ఏర్పరచారు. ఈ రచనా కమిటీకి ఛైర్మన్‌గా డాక్టరు భీంరావు బాబాసాహెబ్ అంబేద్కరును నియమించారు. ఈ కమిటీ ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనంచేసి అతి గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రూపొందించింది. ఇది 1950 జనవరి 26వ తేది నుండి అమలులోకి వచ్చింది. అప్పటి నుండి భారత రాజ్యాంగం ప్రకారం మన దేశంలో పరిపాలన కొనసాగుతున్నది. ఆ రోజునే మనం గణతంత్రదినోత్సవం (రిపబ్లిక్ డే) గా జరుపుకుంటున్నాం.

రాజ్యాంగంలో మనం అంగీకరించిన నియమాలు, ప్రజల హక్కులు, బాధ్యతలు పొందుపరచబడ్డాయి. వీటిలో అవసరమయితే కొన్ని అంశాలను మార్చుకోవడానికి వీలు ఉంది. ప్రజలు మార్పులకు సమ్మతి తెలిపినప్పుడే, వారి ఆకాంక్షలమేరకు రాజ్యాంగాన్ని సవరిస్తారు. మనది ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. బ్రిటన్ లాంటి కొన్ని దేశాలకు లిఖిత రాజ్యాంగం లేదు.

**మీకు తెలుసా ?**

భారత రాజ్యాంగాన్ని రూపొందిచడానికి డా॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షులుగా ఉంటే ఈ కింది వారు సభ్యులుగా ఉన్నారు. వారు: గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె.ఎమ్.మున్షి, సయ్యద్ మహ్మద్ సాదుల్లా, ఎన్.మాధవరావు, పి.టి.కృష్ణమాచార్యులు. రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది.

**ఆలోచించండి, చెప్పండి**

భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ఏమిటి? డా॥ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి చేసిన గొప్ప మేలు ఏమిటి?

SCERT TELANGANA

## 15.2. Preamble to the Indian Constitution

Our constitution starts with a preamble. This is an introduction or a foreword to the constitution and gives information about the objectives of our nation. Preamble is the heart of the constitution.

THE
CONSTITUTION OF INDIA

**PREAMBLE OF INDIAN CONSTITUTION**

**WE THE PEOPLE OF INDIA**

having solemnly resolved to constitute India into a **SOVERIGN, SOCIALIST, SECULAR, DEMOCRATIC, REPUBLIC** and to secure to all its citizens,

**JUSTICE** : Social, economic and political,

**LIBERTY** : of thought, expression, belief, faith and worship;

**Equality** : of status and opportunity and to promote among them all;

**Fraternity** : assuring the dignity of individual and the unity and integrity of the nation.

**IN OUR CONSTITUENT ASSEMBLY** this 26th day of November, 1949

**WE HERE BY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSITUTION**

SCERT, TELANGANA

Subs. by the Constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Sovereign Democratic Republic" (w.e.f. 03.01.1977)

Subs. by the Constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Unity of the Nation" (w.e.f. 03.01.1977)

## 15.2 భారతరాజ్యాంగం - ప్రవేశిక

మన రాజ్యాంగం ప్రవేశికతో మొదలవుతుంది. ఈ ప్రవేశిక రాజ్యాంగానికి ఒక ఉపోద్ఘాతం, పరిచయం. ప్రవేశిక రాజ్యాంగానికి గుండె వంటిది. ఇది మన జాతీయ లక్ష్యాల గురించి చెబుతుంది.


THE CONSTITUTION OF INDIA

భారత రాజ్యాంగ ప్రవేశిక

భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని
సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య,
గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి; పౌరులందరికీ
సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని;
ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో
స్వాతంత్ర్యాన్ని;
అంతస్తుల్లోను, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చుటకు,
వారందరిలో పెంపొందించుటకు;
వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ
సౌభ్రాతృత్వాన్ని పెంపొందిచడానికి;
1949 నవంబర్, 26న
మన రాజ్యాంగ పరిషత్తులో ఎంపికచేసికొని శాసనంగా
రూపొందించుకున్న
ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకున్నాం.

Subs. by the Constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Sovereign Democratic Republic" (w.e.f. 03.01.1977)

Subs. by the Constitution [Forty-second Amendment] Act, 1976, Sec.2, for "Unity of the Nation" (w.e.f. 03.01.1977)

## Group work



You have read the preamble of the Indian Constitution. What did you understand?

What are the great words written in it? Why do you feel they are great?

The preamble of the Indian constitution is considered great. Why?

What new words in the preamble have you come across?

## 15.3. Terms of the preamble and their concepts

Let us read the preamble of the Indian constitution to know why it is great, what message it gives, its key terms and their meanings.

### 15.3.1. We the people of India means...

**'We the people of India'** means all the citizens of the country.




### 15.3.2. Sovereign, Socialist, Secular, Democratic, Republic state means...

We have taken a collective decision to make our country a sovereign, socialist, secular, democratic republic state and included these words in our preamble.

TELANGANA

**జట్టు పని**



భారతరాజ్యాంగం ప్రవేశికను చదివారు కదా! దీని నుండి మీరు ఏం గ్రహించారు?

దీంట్లోని గొప్ప పదాలు ఏవి? అవి ఎందుకు గొప్పవనుకుంటున్నారు?

భారత రాజ్యాంగ ప్రవేశిక అతి గొప్పదని భావిస్తారు. ఎందుకు?

భారత రాజ్యాంగ ప్రవేశికలో మీకు తెలియని పదాలు ఏమేమి ఉన్నాయి?

## 15.3 ప్రవేశికలోని పదాలు – వాటి భావనలు

భారత రాజ్యాంగ ప్రవేశిక ఎందుకు గొప్పదైనదో అది మనకు ఏమి సందేశమిస్తున్నదో, ఆ ప్రవేశికలోని పదాలకు అర్థమేమిటో, వాటిని మనం ఎలా అర్థం చేసుకోవాలో చూద్దాం!

### 15.3.1 భారత ప్రజలమైన మేము... అంటే

**'భారత ప్రజలమైన మేము'** అంటే మన భారతదేశంలో ఉన్న పిల్లలు, పెద్దలు అందరు అని అర్థం.




### 15.3.2 సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం... అంటే

మన భారతదేశాన్ని 'సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా రూపొందించుకోవాలని ఒక సమిష్టి నిర్ణయం తీసుకుని ప్రవేశికలో పొందుపర్చారు.

**Sovereign means** we can take our own decisions regarding our country. No other country will be allowed to get involved in the decision making process of our country. But we maintain good relations with other countries for trading, education etc., and sign agreements.

**Socialist means** involving all the people of the country in production and wealth creation processes and enjoying the wealth equally. Everyone should share wealth. Everyone should have equal opportunities to get sufficient food, to live a healthy life, to go to school, not to be discriminated and receive all the facilities. We all should work for this equality and help others. We should always think that our welfare lies in the welfare of the others.













**Secular means** all religions are looked upon as equal. Equal respect is given to all religions and beliefs. Government does not give prominence to any single religion. Every citizen is given freedom to practice the religion he/she likes. Government is not formed on the basis of religion.

SCERT, TELANGANA

**సర్వసత్తాక** అనగా మనదేశం గురించి మనం ఏం చేయాలన్నా మనమే ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం కాని, మనం ఏం చేయాలో ఏ ఇతర దేశం చెప్పడానికి వీల్లేదు. కానీ మనం వాణిజ్యం, విద్య, మంచి సంబంధాల కోసం ఇతర దేశాలతో సంప్రదింపులు జరిపి ఒప్పందాలు చేసుకుంటాం.

**సామ్యవాదం** అనగా దేశప్రజలందరూ కలిసి సంపదలు సృష్టించి ఆ సంపదను అందరు సమానంగా అనుభవించాలి. మనకున్నది ఇతరులతో పంచుకోవాలి. అందరికీ సరిపడు ఆహారం పొందడం, అందరు ఆరోగ్యంగా ఎదగడం, అందరూ చదువుకోవడం. ఎలాంటి వివక్షత లేకుండా అందరు అన్ని సౌకర్యాలను సమానంగా పొందడం అవసరం. ఈ సమానత్వం కోసం మనం అందరం పనిచేయాలి. సహాయపడాలి. అందరు బాగుంటే మనం బాగుంటాం అని అనుకోవాలి.













**లౌకికరాజ్యం** అనగా మత ప్రమేయం లేని రాజ్యం. ప్రభుత్వానికి ఏ మతంతో సంబంధం ఉండదు. ప్రభుత్వం ఏ ఒక్క మతానికి ప్రాధాన్యత ఇవ్వడం ఉండదు. ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాలను అవలంబించడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మత ప్రతిపాదిక మీద ప్రభుత్వాలు ఏర్పడవు.

SCERT, TELANGANA

In India, 80% of the population is Hindus. Muslims are 13% and Christians 2%. The remaining are Sikhs, Buddhists, Jains and the people who do not believe in any religion. The religions like Sikhism, Buddhism and Jainism were born in India. Buddhism was spread to other countries from here.

**Democratic Republic Country means** the representatives elected by the people rule the country. There are no kings or queens. The representatives elected by the people run the government. The government formed, of the people, by the people and for the people is called a democratic form of government. The people cast their vote and elect the leaders in democracy.

We should elect the people who work for us and who are good and selfless. These elected people run the government according to the rules written in the constitution and protect the commoners. They should always think about the welfare of everyone. They should meet the masses and try to know their condition. They should feel that helping people is their most important job.

## Group work



You have read about socialism. Do all the people of our country get opportunity to enjoy the wealth equally? What is your opinion?

'All religions are treated equal in our country. Everyone should respect the others'. What should we do to promote this idea?

What is a government? Why should we elect good people as leaders?

What is a law? Who makes the laws?

**Do you know?**

The leaders we elect make laws. These laws are made in the Parliament. The Parliament has two houses namely, The Rajya Sabha and The Lok Sabha. People elect 543 members to the Lok Sabha by casting votes for them. Two members are nominated without elections. 233 members are elected to the Rajya Sabha. 12 members are nominated by the President. The total number of members in the Parliament is 790.

Our state has a Legislative Assembly and a Legislative Council. 119 members are elected to Legislative Assembly. They are called the 'Members of Legislative Assembly' (M.L.A.). 40 members are elected to the Legislative Council. They are called 'Member of Legislative Council' (M.L.C.).

In our country, the people who are above 18 years of age have the right to vote. He / she can cast his / her vote as per his wish for a candidate contesting in the elections.

## Think and say

People below the age of 18 years are not given the Right to Vote. Why?

Who is your M.L.A.? Has he/she ever visited your school or village? Why?

SCERT, TELANGANA

భారతదేశంలో 80% హిందువులు ఉన్నారు. ముస్లింలు 13%, క్రైస్తవులు 2% ఉన్నారు. ఇతరులు అనగా సిక్కులు, బౌద్ధులు, జైనులు, ఏ మతాన్ని విశ్వసించనివారు కూడా ఈ దేశంలో ఉన్నారు. బౌద్ధమతం, జైనమతం, సిక్కుమతం భారతదేశంలోనే పుట్టాయి. బౌద్ధమతం ఇతర దేశాలకు వ్యాపించింది.

**ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం** అనగా ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ప్రజలను పాలిస్తారు. రాజులు, రాణులు లేకుండా పరిపాలన ఉంటుంది. ప్రజలు ఎన్నుకున్నవారు ప్రభుత్వాన్ని నడుపుతారు. ప్రజాస్వామ్యం అనగా ప్రజలకొరకు ప్రజలచేత ఏర్పడిన ప్రభుత్వం అన్నమాట. ఇందుకోసం మనం ఓటువేసి మన నాయకులను ఎన్నుకుంటాం.

మనకోసం పనిచేసే, మంచితనం కలిగిన, నిస్వార్థపరులైన వారిని మనం ఓటువేసి ఎన్నుకోవాలి. వారే మన ప్రభుత్వం. వారు ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగంలో రాసుకున్న నిబంధనలకనుగుణంగా ప్రభుత్వాన్ని నడపాలి. వారు ప్రజల బాగుకోసం నిరంతరం ఆలోచించాలి. ప్రయత్నించాలి. వారు ప్రజలను కలుసుకుని, వారి కష్టసుఖాలను విచారించాలి. వారికి సహాయం చేయడం గొప్పగా భావించాలి.

### జట్టు పని



సామ్యవాదం అంటే తెలుసుకున్నారు కదా! మన దేశంలో సంపదను అందరూ సమానంగా అనుభవించే అవకాశం లభిస్తున్నదా? మీ అభిప్రాయం ఏమిటి?

మన దేశంలో అన్ని మతాలు సమానమే కదా! ఒక మతాన్ని ఇతర మతాల వాళ్ళు గౌరవించాలి. ఇందుకోసం మనం ఏం చేయాలి?

ప్రభుత్వం అంటే ఏమిటి? మంచి వ్యక్తులను నాయకులుగా ఎందుకు ఎన్నుకోవాలి?

చట్టం అంటే ఏమిటి? చట్టాలు ఎవరు చేస్తారు?

### మీకు తెలుసా ?

మనం ఎన్నుకున్న నాయకులు చట్టాలు చేస్తారు. చట్టాలు పార్లమెంటులో రూపొందుతాయి. పార్లమెంటులో రాజ్యసభ, లోక్‌సభ ఉంటాయి. లోక్‌సభకు 543 పార్లమెంటు సభ్యులను ఓట్లద్వారా ఎన్నుకుంటారు. ఇద్దరు సభ్యులను ఎన్నికలు లేకుండా ప్రతిపాదన (నామినేటు) చేస్తారు. 233 మంది సభ్యులను రాజ్యసభకు ఎన్నుకుంటారు. 12 మందిని ఎన్నికలతో సంబంధం లేకుండా నామినేషన్ పద్ధతిలో రాజ్యసభకు నియమిస్తారు. పార్లమెంటులో ఉన్న మొత్తం సభ్యుల సంఖ్య 790.

మన రాష్ట్రంలో శాసనసభ మరియు శాసన మండలి ఉన్నాయి. 119 మందిని ఓట్లద్వారా శాసన సభకు ఎన్నుకుంటారు. వీరిని శాసనసభ్యులు (ఎమ్.ఎల్.ఏ.) అంటారు. శాసన మండలికి 40 మంది సభ్యులను ఎన్నుకుంటారు. వీరిని శాసన మండలి సభ్యులు (ఎమ్.ఎల్.సి.) అంటారు.

మన దేశంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు ఉంటుంది. తన ఇష్ట ప్రకారం ఎన్నికలలో పోటీచేసే వ్యక్తికి ఓటువేయాలి.

### ఆలోచించండి, చెప్పండి

18 సంవత్సరాల వయస్సులోపు వారికి ఓటు హక్కు ఉండదు. ఎందుకు?

మీ శాసనసభ్యుడి పేరు ఏమిటి? వారు మీ బడికి, మీ గ్రామానికి ఎప్పుడైనా వచ్చారా? ఎందుకు?

SCERT, TELANGANA

### 15.3.3. Equal justice to all - Social, Economical and Political Justice

All citizens are treated equal in terms of receiving education, implementation of laws, honour, dignity, opportunities, enjoying rights, receiving benefits, health facilities etc.

All should develop equally without any discrimination on the basis of gender, religion, caste, creed, region, etc. All respected. The government is implimenting many welfare programs to provide housing, education, health and employment opportunities to all.

**Think and say**

Why should we not discriminate between boys and girls or male and female?

What is meant by 'treating all the people equal'?

Do the people of your class or home or village treat every one equally?

Is everyone given equal opportunities? What should be done to achieve this?

What are the welfare programmes implemented in your village?

### 15.3.4. Equality

Every one should be treated equally irrespective of their race, caste, language, religion etc. Every one should be given equal respect. Both men and women should be given equal respect, equal opportunities and equal health facilities. Every one should have a chance to better life and to better developmental opportunities.




© SCERT, TELANGANA

### 15.3.3 సమన్యాయం - సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం

అందరూ విద్యను సమానంగా పొందడం, అందరికీ ఒకేరీతిలో చట్టాలను అమలుపరచడం, అందరికీ సమానమైన గౌరవం ఇవ్వడం, సమానమైన హోదా కలిగిఉండడం, అందరూ సమానంగా అవకాశాలను పొందడం, అందరూ తమ హక్కులను సమానంగా అనుభవించడం, అందరికీ సమానమైన ప్రయోజనాలు లభించడం, అందరూ ఆరోగ్యంగా ఉండడం. ఇలా అన్ని విషయాలలో అందరూ సమానమే.

మగ, ఆడ, వివిధ మతాలు, కులాలు, వర్గాలు, ప్రాంతాలు అనే తేడా లేకుండా ఒకరు ఎక్కువ వేరొకరు తక్కువ అని కాకుండా అందరూ సమానంగా అభివృద్ధి చెందాలి. గౌరవంతో చూడాలి. అందరికి నివాసం, విద్య, వైద్య, ఉపాధి, అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమకార్యక్రమాలను అమలు చేస్తుంది.

**ఆలోచించండి, చెప్పండి**

బాలబాలికలు లేదా స్త్రీ, పురుషుల మధ్య తేడాలు ఎందుకు చూపించకూడదు?

అందరినీ సమానంగా చూడడం అంటే ఏమిటి?

మీ తరగతిలో లేదా మీ ఇంట్లో లేదా మీ గ్రామంలో అందరినీ సమానంగా చూస్తారా?

అందరికీ సమాన అవకాశాలు లభిస్తున్నాయా? ఇందుకోసం మనం ఏం చేయాలి?

మీ ఊరిలో అమలవుతున్న సంక్షేమకార్యక్రమాలు ఏమిటి?

### 15.3.4 సమానత్వం

జాతి, కులం, మతం, భాష, నివసించే ప్రదేశంతో సంబంధం లేకుండా అందరు ప్రజలను సమానంగా చూడాలి. గౌరవించాలి. కొందరికి ఎక్కువ గౌరవం ఇవ్వడం, ఇంకొందరిని తక్కువగా చూడడం చేయకూడదు. ఆడ, మగ ఇద్దరిని సమానంగా చూడాలి. సమాన అవకాశాలు ఇవ్వాలి. అందరు ప్రజలు, ఆరోగ్యవంతమైన మంచి జీవనం గడపడానికి సమాన అవకాశాలు ఇవ్వాలి. అభివృద్ధిని అందరికి పంచాలి.




SCERT, TELANGANA

### 15.3.5. Freedom of Thoughts, Expression, Faith, Practice and Worship

The constitution provides freedom to us in many ways. They are: Freedom of speech, freedom of writing, freedom of visiting places any where in India without fear, freedom of residing at a place without fear, freedom of choosing friends, freedom of practicing the religion we like etc. We can study any course we like. The constitution sanctions our freedom until no harm is done to others.

**Group work**

How do you utilise the freedom of speech?

How should we use the right to freedom without causing harm to others?

Do you think that you have freedom? What are the different freedoms you enjoy? What are the different freedoms you have lost?

Do you ask questions freely in your class and school? What do you do for that?




SCERT, TELANGANA

### 15.3.5 ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వేచ్ఛ

రాజ్యాంగం మనకు అనేక స్వేచ్ఛలను కల్పించింది. అవి: మాట్లాడే స్వేచ్ఛ, రాసే స్వేచ్ఛ, భారత దేశంలో ఎక్కడికైనా భయంలేకుండా వెళ్ళగలిగే స్వేచ్ఛ, భయంలేకుండా ఇష్టమున్న చోట నివసించే స్వేచ్ఛ, స్నేహితులను ఎంచుకునే స్వేచ్ఛ, నచ్చిన మతాన్ని ఆచరించగలిగే స్వేచ్ఛ ఇలా మనకు రాజ్యాంగం అనేక రకాలైన స్వేచ్ఛలను ఇచ్చింది. మనం మనకు ఇష్టమైన చదువును చదువుకునే స్వేచ్ఛకూడా ఉంది. ఇతరులకు హాని కలిగించకుండా ఉన్నంత వరకు పై వన్నీ చేయడానికి మనకు రాజ్యాంగం స్వేచ్ఛనిచ్చింది.

**జట్టు పని**

అనుకున్నది మాట్లాడగలిగే స్వేచ్ఛను నీవు ఎలా వినియోగిస్తావు?
ఇతరులకు హాని కలుగకుండా ఏ విధంగా స్వేచ్ఛాహక్కును వినియోగించుకోవాలి?
మీకు స్వేచ్ఛ ఉందని భావిస్తున్నారా? మీకున్న స్వేచ్ఛలేమిటి? ఏయే స్వేచ్ఛలు మీరు కోల్పోతున్నారు?
మీరు మీ బడిలో తరగతిలో స్వేచ్ఛగా ప్రశ్నిస్తారా? ఇందుకోసం ఏం చేస్తారు?




SCERT, TELANGANA

## 15.3.6. Developing Self Respect, National Integration and Universal Brotherhood

According to our constitution, everyone should receive equal respect. Many people live in our society. Do we respect all in the same way or do we respect some people more than others? Some people are never respected at all, think...

**Do This**



Look at the following table. Particulars of some people in the society are given below. Fill in the particulars regarding the extent to which they are respected put a ( ) mark.

| Sl.No. | People of the society | Respect and honour they receive | | | |
|---|---|---|---|---|---|
| | | High | More | Less | Very Less |
| 1 | House maid | | | | |
| 2 | Poor person | | | | |
| 3 | Illiterates | | | | |
| 4 | Student | | | | |
| 5 | Engineer | | | | |
| 6 | Teachers | | | | |
| 7 | Senior citizens | | | | |
| 8 | Doctors | | | | |
| 9 | Sarpanch | | | | |
| 10 | Rich people | | | | |

You have marked for different people. Your friends might also have marked. Who is respected the most? Who is respected the least? What did you understand from this?

We all should live as members of a single family with affection, like brothers and sisters. Everyone should be responsible and cooperate with one another. Everyone should strive together for the development of our country, irrespective of religion, language, culture, etc. Our country should be strengthened unitedly through its unity in diversity.

SCERT, TELANGANA

### 15.3.6 వ్యక్తిగత గౌరవం, దేశసమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడం

మన రాజ్యాంగం ప్రకారం అందరం సమానమైన గౌరవాన్ని పొందగలగాలి. సమాజంలో మన చుట్టూ ఎంతో మంది ఉన్నారు. మనం అందర్నీ ఒకే రీతిలో గౌరవిస్తున్నామా? లేక కొంత మందికి ఎక్కువ గౌరవం, మరికొంతమందికి తక్కువ గౌరవం ఇస్తున్నామా? ఇంకొంతమందికి అసలు గౌరవాన్ని కూడా ఇవ్వరు కదా!

**ఇలా చేయండి**



కింది పట్టిక చూడండి. ఈ పట్టికలో సమాజంలోని కొంత మంది వివరాలున్నాయి. వారిలో మీరు ఎవరికి చాలా ఎక్కువ గౌరవం, ఎవరికి ఎక్కువ గౌరవం లేదా తక్కువ, అతి తక్కువ గౌరవాన్నిస్తున్నారో పట్టికలో ( ) గుర్తించండి.

| క్ర.సం | సమాజంలోని వ్యక్తులు | వ్యక్తులు పొందే గౌరవ మర్యాదలు | | | |
|---|---|---|---|---|---|
| | | చాలాఎక్కువ | ఎక్కువ | తక్కువ | చాలాతక్కువ |
| 1 | పనిమనిషి | | | | |
| 2 | పేదమనిషి | | | | |
| 3 | చదువుకోనివారు | | | | |
| 4 | విద్యార్థి | | | | |
| 5 | ఇంజనీరు | | | | |
| 6 | ఉపాధ్యాయులు | | | | |
| 7 | వృద్ధులు | | | | |
| 8 | వైద్యులు | | | | |
| 9 | సర్పంచ్ | | | | |
| 10 | డబ్బున్నవాళ్ళు | | | | |

పట్టికలో గుర్తించారు కదా! మీలాగే మీ మిత్రులు కూడా పట్టికలో గుర్తించి ఉంటారు కదా! సమాజంలో ఎవరికి చాలా ఎక్కువ గౌరవం లభిస్తుంది? ఎవరికి అతి తక్కువ గౌరవం లభిస్తుంది? దీన్ని బట్టి మీరు ఏమి తెలుసుకున్నారు?

మనం అందరం ఒక కుటుంబంలోని సభ్యులుగా ప్రేమతో అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళుగా మెలగాలి. ఒకరి గురించి మరొకరు బాధ్యత వహించాలి. పరస్పర సహాయం చేసుకోవాలి. ప్రజల మతాలు, భాషలు, సంస్కృతి ఏవైనా, మన మందరం కలసి మెలసి ఉండి, మన భారతదేశ అభివృద్ధికి పాటుపడాలి. భిన్నత్వంలో ఏకత్వం ద్వారా మన దేశాన్ని ఐక్యతతో బలోపేతం చేసుకోవాలి.

SCERT, TELANGANA

Brotherhood means living like brothers and sisters. All Indians should lead their lives as brothers and sisters of a family with affection towards every one. They should help one another and live together. Though languages, religions and food habits are different, we all should live together as Indians.

**Think and say**

What is meant by brotherhood? What do you do to live amicably with others?

Which language do you speak? Are there any people in your class, school and village who speak other languages? Which language do you speak to them? Do you want to learn other languages? Why should you learn them?




The written constitution was accepted by the Constituent Assembly on $26^{th}$ November, 1949. All the members of the Constituent Assembly signed it on $24^{th}$ January, 1950, and we started ruling ourselves according to the accepted constitution from $26^{th}$ January 1950. That is why every year $26^{th}$ January is celebrated as the Republic Day. This is our National Festival. Our National flag is hoisted in each and every village, institution, school and office on this day.



We should understand and follow our constitution. We should see that all are happy. The constitution has given freedom and equal opportunities to all the children for education, health and development. We should respect and practice it.

But, in reality some children don't get proper food. Some do not get the opportunity to attend school. They have to work as child labourers. All the children are not healthy. Think, why? If all the children don't get a chance to lead a healthy life and go to school then, the right to equality, justice, freedom will remain unfulfilled. Hence, we should make the lives of all the people better by being sincere and fair. We should protect the environment, plant trees and conserve them. Show affection and be kind to animals and birds. Give them food. Protect them. Protect the environment, lakes, hills, rivers, tanks and forests, and do not pollute them. We must follow the principle, 'practice before we preach'.

SCERT, TELANGANA

సౌభ్రాతృత్వం అంటే సోదర భావం. భారతీయులందరం ఒక కుటుంబంలోని వ్యక్తులవలే ఆప్యాయతతో అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళవలె మెలగాలి. ఒకరికొకరు సహాయం చేసుకోవాలి. మంచిగా కలిసి జీవించాలి. భాషలు, మతాలు, ఆహారం వేరైన అందరం కలిసిమెలిసి ఉండాలి.

**ఆలోచించండి, చెప్పండి**

సోదరభావం అంటే ఏమిటి? ఇతరులతో సోదరభావంతో మెలగడానికి మీరేం చేస్తారు?

నీవు మాట్లాడే భాష ఏది? మీ తరగతిలో / బడిలో / ఊరిలో ఇతర భాషలు మాట్లాడేవారు ఉన్నారా? నీవు వాళ్ళతో ఏ భాషలో మాట్లాడతావు? నీకు ఇంకా ఇతర భాషలు నేర్చుకోవాలని ఉందా? ఎందుకు?




ఈ విధంగా రాసుకున్న రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ 26 నవంబర్, 1949 నాడు ఆమోదం తెలిపింది. 24 జనవరి, 1950 నాడు రాజ్యాంగ సభ సభ్యులు అందరు సంతకం చేసారు.



రెండు రోజుల తరువాత అనగా 26 జనవరి 1950 నుంచీ మనం ఆమోదించిన రాజ్యాంగంను అనుసరించి, మనలను మనం పరిపాలించుకుంటున్నాం. జనవరి 26ని గణతంత్ర దినం లేదా రిపబ్లిక్ డే అని ఘనంగా నిర్వహిస్తారు. ఇది ఒక జాతీయ పండగ. ఈ రోజు మన దేశంలో గ్రామ గ్రామంలో, అన్ని సంస్థల్లో, పాఠశాలల్లో, కార్యాలయాల్లో మన జాతీయ పతాకాన్ని ఎగరవేస్తారు.

మనం, మన రాజ్యాంగంలో చేసుకున్న వాగ్దానాలను, నియమాలను అర్థం చేసుకొని వాటిని అనుసరించాలి. అందరు సంతోషంగా ఉండేట్టు చూడాలి. రాజ్యాంగం అందరు పిల్లలకి విద్య, ఆరోగ్యం, అభివృద్ధిలో సమాన అవకాశాలను, స్వేచ్ఛను కల్పించింది. దీనిని గౌరవించి, మనమందరం ఆచరించాలి.

కాని కొందరు పిల్లలకు సరియైన ఆహారం లేదు. కొంతమంది బడికి వెళ్ళడంలేదు. బాలకార్మికులుగా పనిచేస్తున్నారు. బాలలు అందరు ఆరోగ్యంగా లేరు. ఎందుకో ఆలోచించండి. పిల్లలందరికి మంచి ఆరోగ్యవంతమైన జీవనం లేకుంటే బడికి వెళ్ళకుంటే మరి రాజ్యాంగం ద్వారా కల్పింపబడే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే హక్కులను వారు పొందలేరు. కాబట్టి మనం నిజాయితీ, ధర్మం, సేవాభావంతో అందరి జీవితాలు బాగుపడేట్లు చేయాలి. మనం బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించాలి. చెట్లు నాటాలి. సంరక్షించాలి. ఇతర జీవులను, పక్షులను ప్రేమతో చూడాలి. ఆహారం ఇవ్వాలి. వాటిని సంరక్షించాలి. మనం నివసించే ప్రదేశాలను, చెరువులను, కొండలను నదులను జలాశయాలను, అడవులను రక్షించుకోవాలి. వాటిని కాలుష్యం చెయ్యకుండా చూడాలి. ముందుగా మనం ఆచరించాలి. అప్పుడే ఇతరులకు చెప్పాలి.



SCERT, TELANGANA

## 15.4. Rights and Duties

The Indian Constitution has given us some rights and duties. The various rights given are : right to work, right to freedom of speech, right to freedom of religion, right against exploitation, right to vote, right to education, right to establish societies. Similarly, the constitution has given us certain duties also.

**Fundamental duties**

a) Respecting the constitution, national flag and national anthem.

b) Cherishing the noble ideals of the freedom struggle.

c) Upholding and protecting the sovereignty, unity and integrity of India.

d) Defending the country and rendering national service when called for.

e) Promoting harmony and the spirit of common brotherhood among all the people of India and renouncing any practice derogatory to the dignity of women.

f) Preserving the rich heritage of the nation's composite culture.

g) Protecting and improving the natural environment including forests, lakes, rivers and wild life.

h) Safeguarding public property and abjuring violence.

i) Developing scientific attitude, humanity, spirit of inquiry and reforms.

j) Striving for excellence in all individual and collective activities.

**Group work**



- What rights do you enjoy? What rights you have been denied?
- What should we do to practice the fundamental duties?
- What is discrimination?

Some people are subjected to discrimination which means not everyone can enjoy all the rights. Not receiving equal respect, denial of freedom, non-recognition, prohibition from educational opportunities etc, comes under discrimination. But, this should not happen. Everyone should be able to enjoy all the rights and everyone should develop well as far as possible.

**Keywords**

| | | |
|---|---|---|
| constitution | socialism | republic state |
| constituent assembly | secularism | freedom, equality |
| preamble / foreword | democracy | brotherhood |

SCERT, TELANGANA

## 15.4 హక్కులు, బాధ్యతలు

భారత రాజ్యాంగం మనకు హక్కులను, బాధ్యతలను కల్పించింది. పనిచేసే హక్కు, వాక్ స్వాతంత్ర్యం హక్కు, మత స్వాతంత్ర్యం హక్కు, పీడనం నుండి నిరోధించబడే హక్కు, ఓటు హక్కు, సంఘాలను ఏర్పరచుకొనే హక్కు, విద్యను పొందే హక్కు మొదలగు హక్కులను కల్పించింది. అట్లే మనం నెరవేర్చవలసిన బాధ్యతల్ని గురించి కూడా తెలిపింది.

**ప్రాథమిక బాధ్యతలు**

అ) రాజ్యాంగానికి లోబడి దాని ఆశయాలను, హక్కులను, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని గౌరవించుట.

ఆ) జాతీయ పోరాటానికి, స్వాతంత్ర్యం సముపార్జనకు దోహదపడిన ఉదాత్త ఆశయాలను గౌరవించుట.

ఇ) భారతదేశపు ఏకత్వాన్ని, సమైక్యతను, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుట.

ఈ) దేశాన్ని సంరక్షిస్తూ అవసరమైనప్పుడు జాతీయ రక్షణకు తోడ్పడుట.

ఉ) మత, భాష, ప్రాంతీయ వర్గవైషమ్యాలు లేకుండా దేశ ప్రజలందరిలోను ప్రశాంత వాతావరణం కలుగజేయడం. స్త్రీల గౌరవానికి భంగం కలిగించే విధానాలను అంతమొందించుట.

ఊ) దేశ సంస్కృతిని కాపాడుట.

ఋ) సహజ పరిసరాలు, అడవులు, సరస్సులు, నదులు, వన్యమృగాలను పరిరక్షించి అభివృద్ధిపరచుట.

ౠ) శాస్త్రీయ దృక్పథాన్ని, మానవత్వాన్ని, విచారణాధోరణిని, సంస్కరణను అభివృద్ధిపరచుట.

ఎ) ప్రభుత్వ ఆస్తిని కాపాడుట, హింసను విడనాడుట.

ఏ) జాతి సర్వతోముఖాభివృద్ధికి వ్యక్తిగతంగా, సమిష్టిగా కృషి సల్పుట.

**జట్టు పని**



- మీరు అనుభవిస్తున్న హక్కులు ఏవి? మీకు నిరాకరించిన హక్కులు ఏవి?
- మనకున్న ప్రాథమిక బాధ్యతలను నిర్వర్తించడానికి మనం ఏం చేయాలి?
- వివక్షత అంటే ఏమిటి?

హక్కులను అనుభవించడంలో కొంతమంది వివక్షతకు గురౌతుంటారు. అనగా అందరూ అన్నీ అనుభవించలేరు. అంటే అందరూ సమానంగా గౌరవాన్ని పొందకపోవడం, స్వేచ్ఛను కలిగి ఉండకపోవడం, సమానమైన గుర్తింపును పొందకపోవడం, చదువుకొనే అవకాశాలు పొందకపోవడం మొదలగునవన్నీ వివక్షత కిందికి వస్తాయి. ఇలా వివక్షతకు గురికాకుండా అందరూ తమ హక్కులను అనుభవించాలి. అభివృద్ధి చెందాలి.

**కీలక పదాలు**

| | | |
|---|---|---|
| రాజ్యాంగం | సామ్యవాదం | గణతంత్ర రాజ్యం |
| రాజ్యాంగ పరిషత్తు | లౌకికవాదం | స్వేచ్ఛ, సమానత్వాలు |
| ప్రవేశిక / పీఠిక | ప్రజాస్వామ్యం | సౌభ్రాతృత్వం |

SCERT TELANGANA

## What have we learnt?

### 1. Conceptual Understanding

a) What is meant by Constitution? Who framed it?

b) Write any 4 aspects of the preamble.

c) Write reasons for why people need freedom.

d) What are your rights and duties?

Y7R6X8

### 2. Questioning and Hypotheses

Frame any 5 questions on the preamble of the constitution.

### 3. Experiments - Field Observations

The Constitution has provided freedom and equality to us. Observe your village/city and find out whether anybody from your villages / city is not receiving the freedom and equality granted to us by the constitution.

### 4. Information Skills, Projects

Collect information on the latest elections held in your village/city. Prepare a table on the basis of the particulars given below, write in your note book and analyze it.

[Why are the elections held? Name the contestants. Name the winners.]

### 5. Communication through Mapping Skills, Drawing Pictures and Making Models

a) Write down the important aspects of the constitution on a chart and exhibit it in your class room.

b) Point out New Delhi on a map of India. Write its borders.

### 6. Appreciation, Values and Creating Awareness towards Bio-diversity

a) Write a letter appreciating the services of the architect of the constitution, Dr. B.R.Ambedkar.

b) Write a few slogans on the occasion of Republic Day.

## I can do these

| | | |
|---|---|---|
| 1. | I can explain about our constitution. | Yes / No |
| 2. | I can give reasons for non achievement of equal justice to all. | Yes / No |
| 3. | I can frame questions on the preamble of our constitution. | Yes / No |
| 4. | I can write a letter appreciating the contributions of the architects of our constitution. | Yes / No |

SCERT TELANGANA

## మనం ఏం నేర్చుకున్నాం?

**1. విషయావగాహన:**

అ) రాజ్యాంగం అంటే ఏమిటి? దీన్ని ఎవరు రూపొందించారు?

ఆ) రాజ్యాంగంపీఠికలోని ఏవేని నాలుగు అంశాలను రాయండి.

ఇ) ప్రజలకు స్వేచ్ఛ ఎందుకు అవసరమో కారణాలు రాయండి.

ఈ) మీకున్న హక్కులేవి? బాధ్యతలేవి?

L8D9D5

**2. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం**

భారతరాజ్యాంగ ప్రవేశిక ఆధారంగా ఏవైనా ఐదు ప్రశ్నలు తయారుచేయండి.

**3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు**

రాజ్యాంగం మనకు స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించింది కదా! మీ గ్రామంలో ఎవరైనా, ఎక్కడైనా సమానత్వాన్ని, స్వేచ్ఛను పొందలేనివారు ఉన్నారా? పరిశీలించి రాయండి.

**4. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు**

మీ గ్రామంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల గురించిన సమాచారాన్ని సేకరించి కింది వివరాల ఆధారంగా పట్టిక తయారుచేసుకొని మీ నోటుబుక్కులో నమోదుచేసి, విశ్లేషించండి.

[ఎన్నికలు ఎందుకు నిర్వహించారు? పోటీచేసినవారి పేర్లు, గెలుపొందినవారు.]

**5. పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావ ప్రసారం**

అ) రాజ్యాంగంలోని ముఖ్యాంశాలను ఛార్టుపై రాసి, తరగతిలో ప్రదర్శించండి.

ఆ) భారతదేశ పటంలో న్యూఢిల్లీని గుర్తించండి. దాని ఎల్లలు రాయండి.

**6. ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహకల్గి ఉండడం**

అ) రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవను ప్రశంసిస్తూ ఒక లేఖ రాయండి.

ఆ) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొన్ని నినాదాలు రాయండి.

### నేను ఇవి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | మన రాజ్యాంగం గురించి వివరించగలను. | అవును / కాదు |
| 2. | సమన్యాయం సాధించలేకపోవడానికి కారణాలు చెప్పగలను. | అవును / కాదు |
| 3. | మన రాజ్యాంగ పీఠిక ఆధారంగా ప్రశ్నలు రాయగలను. | అవును / కాదు |
| 4. | రాజ్యాంగ నిర్మాత సేవలను ప్రశంసిస్తూ లేఖ రాయగలను. | అవును / కాదు |

SCERT, TELANGANA

# 16 CHILD RIGHTS





Today's children are tomorrow's citizens. Today's youngsters are tomorrow's elders. The future of our society depends on the children. Their thoughts are boundless. The Indian Constitution has given a few rights to all its citizens. Similarly, children also have many rights. Parents, teachers, neighbours and the society should be kind and affectionate to children. Everyone should think about their development. Elders expect the children to be recognized and flourished in life and make efforts to achieve their objectives. But, is it right to do so? Are the different activities done in the name of children's development acceptable?

C3H8T7

All the children are provided with the right to education, better life standards, right to participate in the games with freedom, protection against exploitation and express opinions freely etc.,

**Children! You must be happy.**

| incidents that make you happy | people who make / you happy |
|---|---|
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| **places that make you happy** | **activities that keep you happy** |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |

Children! Now you know when you feel happy. You also feel unhappy, now and then. Try to remember the occasions, the people, the things and places that make you unhappy.

SCERT, TELANGANA

# 16  బాలల హక్కులు 

A6J8P9

నేటి బాలలు భావి భారత పౌరులు. నేటి పిల్లలే రేపటి పెద్దలు. రేపటి సమాజం బాలలపైనే ఆధారపడి ఉంటుంది. బాలలవి ఎల్లలులేని ఆలోచనలు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కొన్ని హక్కులను ఇచ్చింది. అలాగే బాలలకు అనేక హక్కులు ఉన్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటివారు, సమాజం బాలలపట్ల ప్రేమతో, దయతో ఉండాలి. వారి అభివృద్ధి కొరకు ఆలోచించాలి. జీవితంలో బాలలు బాగా ఎదగాలని, అందరితో గుర్తింపు పొందాలని పెద్దలు అనుకుంటారు. అందుకొరకు ఎనలేని శ్రద్ధతో వారి అభివృద్ధి కొరకు కృషి చేస్తారు. కాని అదంతా సమంజసమేనా? పిల్లల అభివృద్ధి అని చేసే పనులన్నీ అంగీకారయోగ్యమేనా?

బాలలందరికి విద్య, మెరుగైన జీవన స్థితి, వినోదం, ఆటపాటలలో స్వేచ్ఛగా పాల్గొనడం, దోపిడి నుండి రక్షణ, అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చడం అనే హక్కులు కల్పించబడ్డాయి.

**బాలల్లారా! మీరు ఆనందంగా ఉండాలి.**

| మిమ్మల్ని ఆనందపరచే సంఘటనలు | మిమ్మల్ని ఆనందపరచే వ్యక్తులు |
|---|---|
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |

| మీకు ఆనందం కలిగించే ప్రదేశాలు | మిమ్మల్ని ఆనందపరచే చర్యలు |
|---|---|
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |

పిల్లలూ! మీరెప్పుడెప్పుడు ఆనందంగా ఉంటారో తెలుసుకున్నారు కదా! మరి అప్పుడప్పుడూ బాధ అనిపిస్తుంది కదా! మిమ్మల్ని బాధపెట్టే పరిస్థితులు, వ్యక్తులు, వస్తువులు, ప్రదేశాలు ఏవో గుర్తుకుతెచ్చుకోండి.

SCERT, TELANGANA

**Situations that make you unhappy**

incidents that make you unhappy

____________________

____________________

____________________

people who make / you unhappy

____________________

____________________

____________________

places that make you unhappy

____________________

____________________

____________________

activities that keep you unhappy

____________________

____________________

____________________

**Do you know?**

Helen Keller was born in America. When she was 19 months old, she had viral fever and lost both her vision and speech. She lost the ability to hear also. But her parents did not lose hope. They neither ridiculed the girl nor her disabilities. They tried to keep her happy. Helen Keller learnt the Braille script at the age of 8. She learnt to speak under the supervision of her teacher, 'Saraputter'. She learnt lanugage by placing her fingers on the lips and throat of the speakers. She started giving speeches about the 'people with special needs' from the age of 33. Inspired by her determination, many parents of children with disabilities, shifted them back homes and started paying personal attention. Helen Keller inspired many people in various ways. She died at the age of 88.

The children who are happy and healthy grow up as good citizens and strive for the development and pride of India.

Now, let us know the different rights you have.

## 16.1. Child Rights

Children have four main rights.

1. Right to Survival
2. Right to Protection
3. Right to Development
4. Right to Participation

As part of the above, children have many rights.



SCERT TELANGANA

**మీరు బాధపడే పరిస్థితులు**

మిమ్మల్ని బాధపెట్టే సంఘటనలు

______________________

______________________

______________________

మిమ్మల్ని బాధపెట్టే వ్యక్తులు

______________________

______________________

______________________

మీకు బాధను కలిగించే ప్రదేశాలు

______________________

______________________

______________________

మిమ్మల్ని బాధపెట్టే చర్యలు

______________________

______________________

______________________

**మీకు తెలుసా?**

హెలెన్ కెల్లర్ అమెరికాలో జన్మించింది. ఆమెకు 19 నెలల వయస్సులో విషజ్వరం వచ్చి కంటిచూపు, నోటిమాట పోయాయి. వినికిడి శక్తి కూడా కోల్పోయింది. అయితే ఆమె తల్లిదండ్రులు నిరాశకు లోనుకాలేదు. ఇలాంటి అమ్మాయి పుట్టిందని తిట్టలేదు. ఆమె జీవితం బాగుండాలని అనేక విధాలుగా ప్రయత్నించారు హెలెన్ కెలర్ 8 సం॥ల వయస్సులో బ్రైలీ లిపి నేర్చుకొంది. సారాపుట్టర్ అనే ఉపాధ్యాయిని పర్యవేక్షణలో నెమ్మదిగా మాట్లాడటం నేర్చుకొంది. మాట్లాడేవారి పెదవులపై, కంఠంపై వేళ్లుంచి భాషను నేర్చుకొంది. 33 సం॥ల వయసు నుండి 'ప్రత్యేక అవసరాలుగలవారి' గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించింది. భారత దేశంలోని తల్లిదండ్రులు ఆమెను చూసి శరణాలయాల నుండి వారి పిల్లలను ఇంటికి తెచ్చుకున్నారు. 88 సం॥ల వయస్సులో చనిపోయిన హెలెన్ కెల్లర్ ఎంతో మందిలో అనేక రకాలుగా స్ఫూర్తి నింపింది.

బాలలందరు ఆనందంగా, ఆరోగ్యంగా పెరిగి మంచి పౌరులయి భారతదేశ అభివృద్ధికి, కీర్తికి పాటుపడాలి. దీనికి ప్రపంచదేశాలతోసహా మనదేశం కూడా బాలలకు కొన్ని హక్కులు కల్పించింది.

మరి ఈ హక్కులేమిటో ఏయే హక్కులు మీరుపొందుతున్నారో తెలుసుకుందాం.

## 16.1 బాలల హక్కులు

బాలలకు ప్రధానంగా నాలుగు హక్కులున్నాయి. అవి.

1. జీవించే హక్కు (Right to Survival)
2. రక్షణ పొందే హక్కు (Right to Protection)
3. అభివృద్ధి చెందేహక్కు (Right to Development)
4. భాగస్వామ్య (పాల్గొనే) హక్కు (Right to Participation)

పై వాటిలో భాగంగా అనేక హక్కులు బాలలు కలిగి ఉంటారు.

SCERT, TELANGANA

# Look at the pictures on Child Rights

1

Right to have complete health

2

Right to have pure drinking water

3

Right to have parental protection

4

Right to conduct associations

5

Right to have the name wanted

6

Right to get nutritious food

7

Right to survival

8

Right to be protected from sexual, mental and physical exploitation

SCERT, TELANGANA

## బాలల హక్కుల చిత్రాలను పరిశీలించండి.

1



సంపూర్ణ ఆరోగ్యంతో ఉండే హక్కు

2



పరిశుభ్రమైన తాగునీటి హక్కు

3



తల్లిదండ్రుల సంరక్షణలో ఉండే హక్కు

4



సంఘంగా నిర్వహించుకునే హక్కు

5



కోరుకున్న పేరు కలిగి ఉండే హక్కు

6



పోషకాహారం పొందే హక్కు

7



జీవించే హక్కు

8



లైంగిక (మానసిక, శారీరక) వేధింపుల నుండి విముక్తి పొందే హక్కు

SCERT, TELANGANA

9



Right to adopt any nationality

10



Right to social safety

11



Right to have fun

12



Right to free and quality education

13



Right to relaxation

14



Right to participate in cultural programmes

15



Right to receive love and affection

16



Right to play

SCERT, TELANGANA

 Free Distribution by T.S. Government 2022-23

9



జాతీయతని కలిగి ఉండే హక్కు

10



సామాజిక భద్రత పొందే హక్కు

11



వినోదం పొందే హక్కు

12



నాణ్యమైన ఉచిత విద్య పొందే హక్కు

13



విశ్రాంతి పొందే హక్కు

14



సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే హక్కు

15



ప్రేమ, ఆప్యాయతలను పొందే హక్కు

16



ఆడుకునే హక్కు

SCERT, TELANGANA

17



Right against physical and economical exploitation

18



Right to get protection from humility

19



Right to appreciation

20



Right to freedom of expression

21




Right to be identified as citizen

22



Right to protection from violence

23



Right to express one's feelings

24



Right to be honoured

SCERT TELANGANA

17



శారీరక, ఆర్థిక దోపిడి నుండి విముక్తి పొందే హక్కు

18



అవమానం నుండి రక్షణ పొందే హక్కు

19



ప్రశంసలు పొందే హక్కు

20



భావవ్యక్తీకరణ హక్కు

21




మనిషిగా గుర్తింపు పొందే హక్కు

22



హింస నుండి రక్షణ పొందే హక్కు

23



అభిప్రాయాన్ని వ్యక్తపరిచే హక్కు

24



గౌరవాన్ని పొందే హక్కు

SCERT TELANGANA

25



Right to protection from wars

26



Right to information

27



Right to freedom of thought

28



Right to have love and friendship

29



Right to freedom of religion

30



Right to behave with self-consciousness

31



Right to social equality

32



Right to relief from discrimination

SCERT, TELANGANA

25



యుద్ధం నుండి రక్షణ పొందే హక్కు

26



సమాచారం పొందే హక్కు

27



స్వేచ్ఛగా ఆలోచించే హక్కు

28



ప్రేమ, స్నేహాన్ని కలిగి ఉండే హక్కు

29



మతస్వాతంత్ర్యపు హక్కు

30



ఆత్మసాక్షిగా ప్రవర్తించే హక్కు

31



సామాజిక సమానత్వపు హక్కు

32



వివక్షతల నుండి విముక్తి పొందే హక్కు

SCERT, TELANGANA




**Group work**



Which of the above mentioned child rights do you enjoy?
What are the rights you want to enjoy now, which are not already being provided to you?
All the children are not able to enjoy all their rights. Why?
Who should enable you to enjoy your rights and how?
What discriminations are you facing? How?

## 16.2. What should be done at home?

No one should consider the children as workers or sources for earning money. Some children are made to work and are forced to do whatever is told to them. Sometimes, they don't even get proper food to eat and they have to fulfil all the demands of the adults. But, everyone should recognize their rights and act.

Free environment should be created for their growth. Children's opinions should be honoured. Decisions related to them should be taken after consulting them. Their likes and dislikes should be respected. They should be sent to school. Do not fix any targets for them. They should not be punished in the name of discipline. Write down what else should be done.

## 16.3. What should be done at the school?

As per the child rights, the children should not be subjected to violence either physically or mentally. They should not be punished for not doing homework, nor for not being able to read and write or not getting the 1st rank etc. They should be called by their names. They should not be scolded. Everyone should be friendly with them. Healthy atmosphere for growth should be created. Write down what else should be done.

## 16.4. What should be done in the society?

Society should respect the future citizens. As elders our rights are recognised, children's rights also should be recognized and respected. They should be given preference in every thing. They should be identified as growing people. Equal opportunities should be provided. Children should be respected and their opinions should be valued.

Children's rights should be protected every where. At home, school, in society and wherever they participate. Their rights should be understood and protected. Elders should know the child rights and act accordingly.

SCERT, TELANGANA




**జట్టు పని**



బాలల హక్కులలో మీరు ఏయే హక్కులు కలిగి ఉన్నారు?
మీరు పొందలేకపోయిన ఏ హక్కులను మీరు ప్రస్తుతం పొందాలనుకుంటున్నారు?
అందరు బాలలు అన్ని హక్కులు పొందలేకపోతున్నారు. ఎందుకు?
మీరు హక్కులు పొందడానికి ఎవరెవరు, ఎలా సహాయం చేయాలనుకుంటున్నారు?
మీరు ఏయే వివక్షతలకు గురి అవుతున్నారు. ఎలా?

## 16.2 ఇంట్లో ఏం జరగాలి?

పిల్లలను పనిచేసేవారిగా, డబ్బు సంపాదించే వనరుగా, చెప్పిన పనులు చేయవలసిన వారుగా, పెట్టిన ఆహారం తినేవారుగా, పెద్దల అభిప్రాయాలకు అనుగుణంగా పెరిగే వారుగా కాకుండా బాలల హక్కులను గుర్తించి వ్యవహరించాలి.

స్వేచ్ఛా వాతావరణం ఉండాలి. పిల్లల అభిప్రాయాలను గౌరవించాలి. వారి గురించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు వారితో చర్చించాలి. వారి ఇష్టాఇష్టాలను తెలుసుకోవాలి. ఖచ్చితంగా బడికి పంపాలి. లక్ష్యాలు నిర్దేశించరాదు. క్రమశిక్షణ పేరుతో శిక్షించరాదు. ఇంకా ఏం చేయాలో రాయండి.

## 16.3 పాఠశాలలో ఏం జరగాలి?

ఇంటిపని చేయలేదని, చదవడం, రాయడం రాదని, మొదటి స్థానం పొందలేదని శారీరకంగా, మానసికంగా హింసించడం బాలల హక్కు ప్రకారంగా నేరం. శారీరకంగా, మానసికంగా హింసించరాదు. పేర్లతో పిలవాలి. తిట్టరాదు. కలుపుగోలుగా ఉండాలి. అభివృద్ధికరమైన వాతావరణం ఉండాలి. ఇంకా ఏం చేయాలో రాయండి.

## 16.4 సమాజంలో ఏం జరగాలి?

రేపటి పౌరులని సమాజం గుర్తించాలి. పౌరులకు హక్కులు ఉన్నట్లుగా బాలలకు కూడా హక్కులు ఉన్నాయని గుర్తించి పాటించాలి. అమలుచేయాలి. అన్ని అంశాలలో వారికి ప్రాధాన్యతనివ్వాలి. ఎదుగుతున్నవారిగా గుర్తించాలి. సమాన అవకాశాలు ఇవ్వాలి. పిల్లలు గౌరవంగా చూడబడాలి. వారి అభిప్రాయాలకు విలువనివ్వాలి.

బాలల హక్కులు అన్ని చోట్లా పరిరక్షించబడాలి. ఇంట్లో, బడిలో, తాను పాల్గొనే అన్నిచోట్లా, సమాజంలో ఎక్కడైనా బాలల హక్కులు పరిరక్షించబడాలి. బాలలు తమ హక్కులపట్ల అవగాహన కలిగి ఉండి తమ హక్కుల రక్షణకొరకు కృషిచేయాలి. పెద్దలు బాలల హక్కులను గుర్తించి నడుచుకోవాలి.



SCERT, TELANGANA

## 16.5. Parliament of children

A child parliament is formed with 30 children in the age group of 6 years to 19 years. The children of that area become members. They can discuss the issues of education, health, problems of children, denial of child rights etc., Every week they can conduct meetings and try to protect the children's rights. They can work with the organizations who work for the protection of child rights. In Kerala, there are 6 lakh child members in 2722 child parliaments. Think about the children who lost their rights working as bonded labour all over the world. What can you do to bring justice to them? Think... and participate in the preparation of such programmes. Let us all work together to protect the child rights with the confidence of achieving success.



**Do This**



Establish a Child Rights Protection Club at your school. Conduct programmes in full swing.

Meet people who work for the protection of child rights. and be a part of their programmes.

Form a children's parliament. Work for the protection of child rights through the child parliament.

## 16.6. Who cooperates for the protection of child rights?

### 16.6.1. Centre for the Protection of Child Rights



Centre for the Protection of Child Rights takes action against the persons who violate child rights and torture the children physically or mentally. They take measures according to Right to Compulsory and Free Education Act 2009 (R.T.E.). Punishing children for not paying the fee, not studying properly, not attending to domestic work is a crime according to law. When child rights are violated, you can call the number **18004253525** and give details. Proper action will be taken. This is a free service. This office is situated at Samagra Shiksha in Hyderabad.



SCERT, TELANGANA

## 16.5 బాలల పార్లమెంటు



సుమారు 6 నుండి 18 సంవత్సరాల వయస్సు ఉన్న 30 మంది బాల బాలికలతో ఏర్పాటు చేసినదే బాలల పార్లమెంటు. ఇందులో ఆ ఆవాస ప్రాంతంలోని బాలలు సభ్యులుగా ఉంటారు. బాలల పార్లమెంటు విద్య, ఆరోగ్యం, బాలల సమస్యలు, బాలల హక్కుల ఉల్లంఘన వంటి అంశాలతో ప్రతి వారం సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించాలి. బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేసి, అందుకు కృషి చేస్తున్న సంస్థలతో కలిసి పనిచేయాలి. కేరళలో 2,722 బాలల పార్లమెంటులలో 6 లక్షల మంది బాలలు సభ్యులుగా ఉన్నారు.

ప్రపంచం మొత్తంలో వెట్టిచాకిరి చేస్తున్న బాలల గురించి మరియు హక్కులు కోల్పోయిన బాలల గురించి ఆలోచించండి. అలాంటి బాలలకు న్యాయం జరిగేటట్లుగా మీరేం చేయగలరో ఆలోచించండి. కార్యక్రమాల రూపకల్పనలో పాల్గొనండి. అందరం కలిసి బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదాం. బాలల హక్కుల పరిరక్షణలో విజయం సాధిస్తామనే విశ్వాసంతో పనిచేద్దాం.

**ఇలా చేయండి**



మీ పాఠశాలలో బాలల హక్కుల పరిరక్షణ క్లబ్‌ను ఏర్పాటు చేయండి. క్లబ్ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించండి.

బాలల హక్కుల పరిరక్షణ కొరకు పనిచేసే సంస్థల వారిని కలవండి. వారి కార్యక్రమాల్లో భాగస్వాములు కండి.

బాలల పార్లమెంటును ఏర్పాటు చేయండి. బాలల హక్కుల పరిరక్షణకు బాలల పార్లమెంటు ద్వారా కృషిచేయండి.

## 16.6 బాలలకు హక్కుల పరిరక్షణకు ఎవరు సహకరిస్తారు

### 16.6.1 బాలల హక్కుల పరిరక్షణ కేంద్రం



బాలలను శారీరకంగా, మానసికంగా హింసించినా బాలల హక్కులకు భంగం కలిగించినా బాలల హక్కుల పరిరక్షణ కేంద్రం వారు తగిన చర్యలు తీసుకుంటారు. బాలలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం బాలల హక్కులకు భంగం కలిగించిన వారిపై తగు చర్యలు తీసుకుంటారు. ఫీజుల వసూలు, చదవలేదని, ఇంటిపని చేయలేదని శిక్షించడం చట్టప్రకారం నేరం. బాలల హక్కులకు భంగం కలిగినట్లయితే **18004253525** నెంబరుకు ఫోన్‌చేసి వివరాలు చెబితే తగిన చర్యలు తీసుకుంటారు. ఇది ఉచిత సర్వీసు. ఇది హైద్రాబాద్‌లోని సమగ్ర శిక్షా కార్యాలయంలో ఉంది.

SCERT TELANGANA

### 16.6.2. Child Rights Protection Club

Child Rights Protection Clubs should be started in each and every school. Children should become the members of this club. They should help in the protection of child rights. They should meet every month and review the proceedings. The important activities of this club are to ensure that child rights are not violated and to fulfil the needs of the children.

- Children should- Always be happy. Play games. Ask and find out about things without fear. Participate in every thing. Follow their likes. Honour the rights of other children. Act freely.

### 16.6.3. Special help centre for children - Child Line




**To Whom?**

It is centre for child labourers, street children, children subjected to discrimination, children habituated to drugs, victims of child marriages, H.I.V. / AIDS infected children.

**How does it function?**

The children or the persons who want to help such children can dial the toll free number 1098. Then the information is passed to the officials on child line. They respond immediately and take proper action to protect the children. They unite the children with their parents when it is needed; otherwise, send the children to children's rehabilitation centres and provide free accommodation and education. To protect children from sexual abuse and exploitation in 2012, the Government of India made Protection of Children from Sexual Offenses Act-2012 (POCSO). Government also developed a toll free number 1098 to help children from atrocities and exploitation sexually.

**Think and Answer**

What should we do for the implementation of child rights in school?

Why should we establish Child Rights Protection Club? What are its programmes?

When can the services of child line be used and how?

**Keywords**

| | | |
|---|---|---|
| child rights | right to development | child parliament |
| right to survival | right to participation | Centre for Protection of Child Rights |
| right to protection | healthy atmosphere | Child Rights Protection Club |

SCERT TELANGANA

### 16.6.2 బాలల హక్కుల పరిరక్షణ క్లబ్

ప్రతి పాఠశాలలో బాలల హక్కుల పరిరక్షణ క్లబ్‌లు ఏర్పాటుచేయాలి. ఇందులో బాలలు సభ్యులుగా ఉంటారు. బాలల హక్కుల పరిరక్షణకు ఈ క్లబ్ కృషిచేయాలి. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని సమీక్ష చేయాలి. బాలల హక్కులకు భంగం కలగకుండా చూడడం, బాలల అవసరాలు తీర్చడం ఈ క్లబ్ చేయవలసిన పనులలో ముఖ్యమైనవి.

- బాలలు ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలి. ఆటలు ఆడుకోవాలి. నిర్భయంగా ప్రశ్నించి విషయాలు తెలుసుకోవాలి. అన్నింట్లో పాల్గొనాలి. ఇష్టాలకు అనుగుణంగా నడుచుకోవాలి. తోటి బాలల హక్కులను గౌరవించాలి. స్వేచ్ఛగా వ్యవహరించాలి.




### 16.6.3 పిల్లల కోసం ప్రత్యేకమైన సహాయకేంద్రం - చైల్డ్ లైన్

**ఎవరికోసం?**

బాల కార్మికులు, వీధి బాలలు, వివక్షతకు గురి అయిన వారు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డవారు, బాల్య వివాహ బాధితులు, హెచ్.ఐ.వి./ఎయిడ్స్ తదితర బాధిత బాలల కోసం.

**ఎలా పనిచేస్తుంది :**

సహాయం అవసరం అయిన బాలలు లేదా బాలల కోసం ఎవరైనా **1098** అనే ఉచిత నెంబర్‌కి ఫోన్ చేస్తే వారు జిల్లా కేంద్రంలో ఉన్న చైల్డ్‌లైన్ సిబ్బందికి సమాచారం అందిస్తారు. వారు వెంటనే స్పందించి సమస్య ఉన్న ప్రదేశానికి చేరుకొని బాలల కోసం తక్షణ చర్యలు చేపడతారు. అవకాశం ఉంటే వారిని తల్లిదండ్రులు లేదా బంధువుల దగ్గరికి చేరుస్తారు. లేకపోతే బాలల పునరావాస కేంద్రాలకు పంపించి, ఉచితంగా వసతి కల్పించి చదువు చెప్పిస్తారు. బాలలు లైంగిక వేధింపులకు గురి కాకుండా భారత ప్రభుత్వం 2012 సంవత్సరంలో బాలల లైంగిక వేధింపుల నిరోధ చట్టం-2012 (POCSO) రూపొందించింది. బాలలను లైంగిక వేధింపుల నుండి కాపాడి తగు న్యాయం అందించుటకు 1098 ఉచిత ఫోన్ సౌకర్యం కల్పించింది.

**ఆలోచించండి, చెప్పండి**

- పాఠశాల్లో బాలల హక్కులు అమలుకావడానికి మనం ఏం చేయాలి?
- బాలలహక్కుల పరిరక్షణ క్లబ్బును ఎందుకు ఏర్పాటుచేయాలి? దీని ద్వారా ఏం కార్యక్రమాలను చేపడతారు.
- చైల్డ్ లైన్‌ను ఏయే సందర్భాల్లో ఎలా ఉపయోగించుకోవాలి?

**కీలక పదాలు**

| | | |
|---|---|---|
| బాలల హక్కులు | అభివృద్ధిచెందే హక్కు | బాలల పార్లమెంటు |
| జీవించే హక్కు | భాగస్వామ్య హక్కు | బాలల హక్కుల పరిరక్షణకేంద్రం |
| రక్షణపొందే హక్కు | ఆరోగ్యకరమైన వాతావరణం | బాలల హక్కుల పరిరక్షణ క్లబ్బు |

SCERT, TELANGANA

## What we have learnt?

### 1. Conceptual Understanding

a) What are the different rights of children?

b) What is right to participation? What should the children participate in?

c) Why are the children losing their rights?

H8K5F1

### 2. Questioning and Hypotheses

Write 5 questions on child rights.

### 3. Experiments - Field Observations

Observe the children of your village/city and write down what rights they are losing.

### 4. Information Skills, Projects

Collect the following particulars from your class. How many children are healthy? How many children play games every day? How many children take Mid-day-meal? How many children ask questions freely? How many children are called by their names?

### 5. Communication through Mapping Skills, Drawing Pictures and Making Models

Draw pictures to show how the children look like when they play and sing happily.

### 6. Appreciation, Values and Creating Awareness towards Bio-diversity

a) Some children go to work without attending school. These children lose their childhood. They don't enjoy their rights. What can you do to readmit them into school?

b) Write some slogans on child rights keeping in view what parents and teachers should do. Exhibit them in the classroom.

c) Join as a member of Child Rights Protection Club in your school. Inform your problems to your headmaster.

## I can do these

| | | |
|---|---|---|
| 1. | I can explain about child rights. | Yes / No |
| 2. | I can ask questions about child rights. | Yes / No |
| 3. | I can collect the details on child rights. | Yes / No |
| 4. | I can help the children who do not go to school and see that the child rights are implemented. | Yes / No |

SCERT, TELANGANA

## మనం ఏం నేర్చుకున్నాం?

R6N6Q5

**1. విషయావగాహన:**

అ) బాలలకున్న హక్కులు ఏవి?

ఆ) భాగస్వామ్యపు హక్కు అంటే ఏమిటి? పిల్లలు వేటిలో భాగస్వాములు కావాలి?

ఇ) పిల్లలు తమ హక్కులను ఎందుకు కోల్పోతున్నారు?

**2. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం**

బాలల హక్కులకు సంబంధించి ఐదు ప్రశ్నలు రాయండి.

**3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు**

మీ గ్రామంలో ఏయే బాలల హక్కులు పిల్లలు కోల్పోతున్నారో పరిశీలించి రాయండి.

**4. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు**

మీ తరగతిలో కింది వివరాలు సేకరించండి. ఎంతమంది పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారు? ఎంత మంది పిల్లలు రోజూ ఆటలు ఆడతారు? ఎంత మంది పిల్లలు మధ్యాహ్న భోజనం తింటారు? ఎంత మంది పిల్లలు స్వేచ్ఛగా ప్రశ్నలడుగుతారు? ఎంత మంది పిల్లలను పేర్లతో పిలుస్తారు?

**5. పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావ ప్రసారం**

ఆనందంగా పిల్లలు ఆడుతూ, పాడుతూ ఉంటే ఎలా ఉంటుందో బొమ్మలు గీసి చూపండి.

**6. ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహకల్గి ఉండడం**

అ) కొంతమంది పిల్లలు బడికి రాకుండా పనులకు వెళ్తుంటారు. ఇలాంటి పిల్లలు తమ బాల్యాన్ని కోల్పోతారు. హక్కులను అనుభవించరు. వారందర్నీ తిరిగి బళ్ళలో చేర్చడానికి మీరేం చేస్తారు?

ఆ) బాలల హక్కులను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల గురించి ఏమేం చేయాలో కొన్ని నినాదాలు రాసి ప్రదర్శించండి.

ఇ) మీ పాఠశాల బాలల సంఘంలో చేరండి. బాలల హక్కుల పరిరక్షణ గురించి, మీ సమస్యల గురించి, మీ ప్రధానోపాధ్యాయులకు తెలియజేయండి.

## నేను ఇవి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | బాలల హక్కుల గురించి వివరించగలను. | అవును / కాదు |
| 2. | బాలల హక్కుల గురించి ప్రశ్నలు అడగగలను. | అవును / కాదు |
| 3. | బాలల హక్కులకు సంబంధించిన వివరాలు సేకరించగలను. | అవును / కాదు |
| 4. | బాలల హక్కులు అమలయ్యేలా పిల్లలు బడికి వెళ్ళడానికి సహాయపడగలను. | అవును / కాదు |

SCERT, TELANGANA

# Learning Outcomes

ENVIRONMENTAL STUDIES

CLASS 5

## The learner....

- Explains the use of technology and the process of accessing basic needs (food, water etc.) in our daily life. (e.g. farm produce to kitchen i.e. grains to Roti, preservation techniques, storage tracking of water source)
- Describes the interdependence among animals, plants and humans. (e.g. communities earning livelihood from animals, dispersal of seeds etc.)
- Establishes linkages among terrain, climate, resources (food, water, shelter, livelihood) and cultural life. (e.g. life in distant/ difficult areas like hot/ cold deserts)
- Traces the changes in practices, customs, techniques of past and present through paintings, monuments, etc. and interacting with elders. (e.g. cultivation, conservation, festivals, clothes, materials/ tools, occupations, buildings/house, practices like cooking, eating, working).
- Creates posters, designs, models, local dishes, sketches, maps using variety of local/waste materials and writes poems/slogans/etc.
- Voices opinion on issues observed/experienced and relates practices/ happenings to larger issues of society.(e.g.discrimination for access/ownership of resources, migration/displacement/exclusion, child rights).
- Suggests ways for hygiene, health, managing waste, disaster/ emergency situations and protecting/ saving resources (land, fuels, forests, etc.) and shows sensitivity for the disadvantaged/ deprived.
- Ask questions on preservation of animals and explains the uses of animals and the lifestyle of the herdsmen.
- Explains the steps involved in farming, use of tools, insecticides. Asks questions on crops, collects information and records it in the form of a table.
- Performs the experiments related to the growth of plants. Draws pictures (figures) and explains them.
- Explains the use of rivers, culture, agriculture, importance of rivers, setting up industries and temples.
- Prepares the model of solar system. Talk about safety rules. Tell about the organisation that offer emergency services.
- Offers services during the time of natural calamities.
- Explains about the sense organs of our body and how to take care of them. Draws the figures.
- Explain the healthy habits and follow them.
- Explains about weather, seasons, things, which work using the wind force, air pollution and properties of air.
- Demonstrates the formation of day and night using pictures. Collects the information regarding the sun rise and the sun set and analyse it.



SCERT TELANGANA